


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 29 జూలై 2025 12 పేజీలు


### వ్యాధులు ప్రబలకుండా

## ముందు జాగ్రత్తలు తీసుకోవాలి

- పారిశుధ్యం మెరుగునకు చర్యలు తీసుకోవాలి
- తాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక దృష్టిసారించాలి
- గ్రామాల్లో దోమల నివారణకు ఫాగింగ్? నిర్వహించాలి
- రైతులు అందుబాటులో ఎరువులు యూరియా
- ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి సర్ఫరాజ్ అహ్మద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు వ్యాధుల భారిన పడకుండా అధికా రులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కరీం నగర్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి, హెచ్ఎండీఏ కమిష నర్ సర్ఫరాజ్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా జగిత్యాల కలెక్టర్ కార్యాల యంలో సోమవారం సర్ఫరాజ్ అహ్మద్ అదనపు కలెక్టర్ బీఎస్‌లతతో కలిసి భారీ వర్షాలు, సీజనల్ వ్యాధులు, యూరియా ఎరువుల నిల్వలు రోడ్ల పరిస్థితి తదితర అంశా లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో వర్షాల వల్ల ప్రాణ నష్టం ఆస్తి (మిగతా 2లో)






### కరీంనగర్ - జగిత్యాల

## విస్తరణ పనులను ప్రారంభించండి

- కేంద్ర మంత్రి గడ్కరీని కోరిన బండి సంజయ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కరీంనగర్-జగిత్యాల విస్తరణ పనులను వెంటనే ప్రారంభిం చాలని కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి విజప్తి చేశారు. సోమవారం న్యూఢిల్లీలో నితిన్ గడ్క రీని కలిసిన బండి సంజయ్ కుమార్ కరీం నగర్-జగిత్యాల విస్తరణ పనులతోపాటు సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్స్ (సీఆర్ ఐఎఫ్) మంజూరు అంశాలపైనా చర్చించారు. కరీంనగర్ నుండి జగిత్యాల వరకు 4 లేన్ విస్తరణ కోసం గత ఎన్నికలకు ముందే కేంద్రం రూ.2151 కోట్ల 35 లక్షల నిధులతో ప్రతిపాదనలు రూపొందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయా ప్రతిపాదనలకు ఆమోదం పొందడ ంతోపాటు టెండర్ ప్రక్రియను కూడా ప్రారంభిస్తావ ని అధికారులు నేటికీ టెండర్ ప్రక్రియ ప్రారంభం కాని విషయాన్ని గడ్కరీ ద్రుష్టికి తీసుకెళ్లారు. వెంటనే సంబంధిత శాఖ ఉన్నతాధికారులను పిలిపించిన గడ్కరీ అందుకు గల కారణాలను అడిగి తెలుసు కున్నారు. ప్రజల నుండి వచ్చిన అభ్యంతరాలు,



న్యాయపరమైన అడ్డంకుల నేపథ్యంలోనే కరీంనగర్-జగిత్యాల రోడ్డు విస్తరణ పనులకు ఆటంకం ఏర్పడిం దని తెలిపారు. ప్రస్తుతం ఆయా అడ్డంకులన్నీ అధి గమించి నివేదికను కమిటీకి పంపించామని తెలి పారు. ఆ కమిటీ నివేదిక ఇచ్చిన వెంటనే రోడ్డు పను లకు సంబంధించి టెండర్ ప్రక్రియను పూర్తి చేసి అతి త్వరలోనే విస్తరణ పనులకు శ్రీకారం చుడతా మని హామీ (మిగతా 2లో)

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ట్రాక్టర్ ఇసుక రవాణకు 1500 కంటే ఎక్కువ ఛార్జ్ చేస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలి
- మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని రెసిడెన్షియల్ స్కూల్స్ లను రెగ్యులర్ గా తనిఖీ చేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్




**సూర్య రాజన్న సిరిసిల్ల**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెరగాలని , ప్రతి మండ లంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండ్ అయ్యే విధం గా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా (మిగతా 2లో)

### శ్రావణ మాస శోభ..

2లో

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

**సూర్య వేములవాడ**





## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు

- కమీషనర్ గౌష్ ఆలం
- కరీంనగర్ త్రీ టౌన్, కిసాన్‌నగర్‌లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్
- 71 వాహనాలు స్వాధీనం

2లో

**సూర్య కరీంనగర్**




# వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

నష్టం జరిగిందా పశు సంపదకు ఏమైనా ఇబ్బంది కలిగిందా వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారా తాగునీరు ఏమైనా కలుషితమైందా..? అని అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. అన్ని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఎక్కడా డెంగీ, మలేరియా, టైఫాయిడ్, విషజ్వరాలు, అతిసారం వంటివి ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వానాకాలం సీజన్ పంటల సాగుకు అవసరమైన ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని, అన్ని ప్రాంతాల రైతులకు ఎరువులు సరఫరా అయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. రైతులు ఇబ్బందులు పడకుండా చూసుకోవాలని ఆదేశించారు.

**- ప్యాక్స్ కేంద్రం తనిఖీ**

జగిత్యాలలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎరువుల స్టాక్, సేల్స్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఎరువులు, యూరియా అమ్మకాలపై వివరాలు అడిగితెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఎరువులు అందించాలని సూచించారు. ఎరువుల గోదాంను పరిశీలించారు. రోజువారీ ఎరువుల అమ్మకాలపై ఆరా తీశారు.

**- గ్రామాల్లో ఫీవర్ సర్వే చేపట్టండి**

భారీ వర్షాల నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలకు వ్యాధులు సంభవించే అవకాశం ఉందనీ, అధికారులు గ్రామగ్రామాన ఫీవర్ సర్వే చేపట్టాలనీ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి సర్ఫరాజ్ అహ్మద్ సూచించారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులతో మాట్లాడారు. మండలంలో ప్రజలకు ఏమైనా జ్వరాలు.. వ్యాధులు సంభవించాయా..? మందులు అందుబాటులో ఉన్నాయా..? వ్యాధుల నియంత్రణకు ఏం చర్యలు తీసుకుంటున్నారు. మండలంలో పరిస్థితి ఎలా ఉంది. అని వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడా చెత్త నిల్వ ఉంచకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని పేర్కొన్నారు. జ్వరాలు, వ్యాధులు రాకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అధికారులు ఎక్కడా నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు. తనను ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారిగా ప్రభుత్వం నియమించిందనీ, జిల్లాలో వర్షాలు, వరద పరిస్థితులను గమనించి ప్రభుత్వానికి నివేదిక అందిస్తానని స్పష్టం చేశారు. వర్షాల వల్ల కొడిమ్యాల మండలంలో ఏమైనా నష్టం జరిగిందా.. ప్రాణ నష్టం.. పశువులకు, గొర్రెలు, మేకలకు హానీ కలిగిందా అని అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీలో ఓపీ, ఇన్ పేషెంట్ల వివరాలు కనుక్కున్నారు. మందులు ఉన్నాయా.. అన్ని అందుబాటులో ఉంచుకోవాలని వైద్యాధికారికి సూచించారు. ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. సమయ పాలన పాటించాలన్నారు. దోమల నియంత్రణకు ఫాగింగ్ చేపట్టాలనీ, ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సర్ఫరాజ్ అహ్మద్ సూచించారు. శానిటేషన్ పనులు వేగవంతం చేయాలనీ, చెత్తను ఎప్పటికప్పుడు తరలించాలన్నారు. అనంతరం పీహెచ్‌సీలో ఆయన మొక్కను నాటారు. ఆయా కార్యక్రమాల్లో జగిత్యాల అదనపు కలెక్టర్ బీఎస్ లత, ఆర్డీఓ మధుసూదన్, జిల్లా వైద్యాధికారి కే ప్రమోద్ కుమార్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టరేట్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతిపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మండలాల వారిగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు, మార్కింగ్ చేసిన ఇండ్లు, నిర్మాణం జరుగుతున్న ఇండ్లు, వాటి పురోగతి వివరాలను మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వం 8 వేల 811 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, 5011 ఇండ్ల మార్కింగ్ జరిగిందని, 1485 ఇండ్లు బేస్మెంట్ స్థాయికి, 122 గోడల దశ వరకు, 50 ఇండ్లు రూఫ్ వరకు నిర్మాణం జరిగాయని తెలిపారు. శ్రావణ మాసంలో పెండింగ్ ఇండ్ల మార్కింగ్ పనులు కూడా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలు నియంత్రణలో ఉండేలా మండల స్థాయి కమిటీ పని చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన యాప్ లో సర్వే వివరాల నమోదు రెండు రోజులలో పూర్తి చేయాలని ప్రతి మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభమయ్యే విధంగా అధికారులు లబ్ధిదారులతో చర్చలు జరపాలని కలెక్టర్ తెలిపారు. నగదు సమస్య ఉన్న లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించేందుకు కార్యచరణ చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు క్యాప్చర్ చేస్తూ ఆన్ లైన్ లో నమోదు చేయాలని, లబ్ధిదారులకు ప్రభుత్వ తరఫు నుంచి ఆర్థిక సహాయం సకాలంలో అందేలా అధికారులు చూడాలని, మన దగ్గర పెండింగ్ ఉండకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఇసుక తీసుకెళ్ళేందుకు కూలీ, రవాణా చార్జీలు మాత్రమే లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందని, జిల్లాలో ఎక్కడైనా 1500 కంటే ఎక్కువ ట్రాక్టర్ ఇసుక సరఫరా కోసం వసూలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోనే కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలు, మోడల్ స్కూల్‌లను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యా సంస్థల ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉన్నాయా, నీరు నిల్వ ఉంటుందా, విద్యార్థులకు అందించే ఆహార, త్రాగునీటి నాణ్యత, ఎలా ఉంది వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. ఈ సమావేశంలో పిడి హౌసింగ్ శంకర్ రెడ్డి మండల ప్రత్యేక అధికారులు తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు

సూర్య, కరీంనగర్

చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని కమీషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఆదేశాల మేరకు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిసాన్ నగర్‌లో ఈరోజు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో పలు అంశాలపై తనిఖీలు కొనసాగినవన్నారు. పాత నేరస్థులు అద్దెకు ఇల్లు తీసుకుని నివసిస్తున్నారా అని ఆరాదీశారు. సరైన ధృవపత్రాలు లేని 71 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 64 బైకులు, 5 ఆటోలు, ఒక ట్రాలీ ఆటో, ఒక కారు ఉన్నాయి. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు స్థానిక ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

**- సైబర్ నేరాలపై అవగాహన:**

సైబర్ నేరాలు జరుగుతున్న తీరును వివరించి, సైబర్ నేరానికి గురైనట్లయితే వెంటనే స్పందించి, నేరం జరిగిన గంట లోపల 1930 నంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా తస్కరించబడిన సొమ్మును ఫ్రీజ్ చేసి తిరిగి పొందవచ్చని తెలిపారు.

**- మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై హెచ్చరిక**

మాదక ద్రవ్యాలను దుర్వినియోగం చేయడం, వాటిని అక్రమంగా రవాణా చేయడం, అమ్మకం, వినియోగించడం చట్ట ప్రకారం నేరం అని పోలీసులు స్పష్టం చేశారు. అంతేకాకుండా, వాటి వలన కలిగే దుష్పరిణామాలపై స్థానికులకు అవగాహన కల్పించారు.



**- అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు:**

చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని కమీషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘా తం కల్పించే వ్యక్తులపై సమాచారం అందించాలని ప్రజలను కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఏదైనా సమాచారం ఉంటే డయల్ 100 ద్వారా లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ ఆపరేషన్ ద్వారా కిసాన్ నగర్‌లో శాంతి భద్రతలను పటిష్టం చేయడమే కాకుండా, ప్రజలలో నేరాల పట్ల అవగాహన కల్పించినట్లు పోలీసులు తెలిపారు.

# కరీంనగర్ - జగిత్యాల విస్తరణ పనులను ప్రారంభించండి

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చారు. అనంతరం బండి సంజయ్ తెలంగాణలో పలు రోడ్ల విస్తరణ పనులకు సంబంధించి ప్రతిపాదనలు పెండింగ్ లో ఉన్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (సీఆర్ఐఎఫ్) ను విడుదల చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. దీంతోపాటు తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పెండింగ్ లో ఉన్న రోడ్ల ప్రతిపాదనలను కేంద్ర మంత్రికి అందజేశారు. మొత్తం రూ.113 కోట్లతో కూడిన సీఆర్ఐఎఫ్ ప్రతిపాదనలను గడ్కరీకి సమర్పించారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలంలోని బావుపేట%-%ఖాజీపూర్ రోడ్డులో భాగంగా మానేరు నదిపై హై లెవల్ బ్రిడ్జ్ నిర్మాణంతోపాటు గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి%-%పోతూర్ రోడ్డు విస్తరణ పనులు వీటిలో ఉన్నాయి. దీంతోపాటు చందుర్తి నుండి మోత్కురావుపేట వరకు (కిమీ 5/0 నుండి 8/450 వరకు) వంతెనల నిర్మాణ పనుల ప్రతిపాదనలు ఉన్నాయి. అట్లాగే కిస్టంపల్లి వరకు రోడ్డుపై వంతెన నిర్మాణ పనులు, శంకరపట్నం మండలంలోని అర్కండ్ల (గ్రామం) నుండి కన్నాపూర్ (గ్రామం) వరకు వరద కాలువపై హై లెవల్ బ్రిడ్జ్ నిర్మాణ ప్రతిపాదనలు సైతం వీటిలో ఉన్నాయి. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి గడ్కరీ త్వరలోనే తెలంగాణకు సీఆర్ఐఎఫ్ నిధులు విడుదలపై తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## శ్రావణ మాస శోభ.. రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

సూర్య, వేములవాడ



వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయం శ్రావణ సోమవారం కావడంతో భక్తుల రద్దీ నెలకొంది. వేకువ జాము నుండే భక్తులు ఆలయానికి చేరుకున్నారు. ముందుగా ధర్మ గుండంలో పుణ్య స్నానాలు ఆచరించి, స్వామి వారికి ప్రీతికరమైన కోడె మొక్కు చెల్లించు కున్నారు. అనంతరం క్యూలైన్లలో వేచి వుండి స్వామి వారి దర్శనం చేసుకున్నారు. గండాలు తొలగిపోవాలని గండా దీపంలో నూనె పోసి స్వామి వారిని వేసుకున్నారు. భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని అధికారులు అభిషేకము, అన్న పూజలు రద్దు చేశారు. శ్రావణ మాస సోమవారం అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించారు. సుమారు 35,578 మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

## ఇంటి తాళం పగలగొట్టి బంగారం, వెండి చోరీ

సూర్య, గన్నేరువరం



మండలంలోని చీమలకుంటపల్లి గ్రామంలో గుర్తుతెలియని దొంగలు ఇంటి తాళం పగలగొట్టి ఆభరణాలను అపహరించారు. గ్రామానికి చెందిన మహమ్మద్ అమీనా బేగం ఇంటిలోని తాళం పగలగొట్టి, లోపలికి ప్రవేశించిన దొంగలు ఐదు గ్రాముల బంగారం, 25 తులాల వెండి ఆభరణాలను దొంగిలించినట్లు బాధితురాలు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గన్నేరువరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఘటనపై పోలీసులు విచారణ ప్రారంభించారు.

## అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య

సూర్య, గన్నేరువరం



మండలంలోని గన్నేరువరం గ్రామంలో అప్పుల బాధ తాళలేక ఒక వ్యక్తి ఉరివేసుకొని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. గ్రామానికి చెందిన పబ్బతి చంద్రయ్య (40), కుమారుడు ఎల్లయ్య, గతం లో ఉపాధి కోసం విదేశాలకు వెళ్లి, ఐదు నెలల క్రితం తిరిగి స్వగ్రామానికి వచ్చాడు. అయితే విదేశాలలో ఉన్నప్పుడు చేసిన అప్పులు తీర్చలేక, తీవ్ర మనస్తాపానికి గురైన చంద్రయ్య, ఇంట్లో ఎవరూ లేని సమయంలో తన ఇంటి ముందు ఉన్న జామ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటనపై మృతుడి భార్య ఫిర్యాదు చేయగా, గన్నేరువరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు.

# నేతన్నల ఖిల్లాకు జాతీయస్థాయి విద్యాసంస్థ ఏర్పాటు

- జులై 29న ప్రారంభం కానున్న పీఎంశ్రీ కేంద్రీయ విద్యాలయం
- ఆన్ లైన్ ద్వారా కేంద్రీయ విద్యాలయాన్ని ప్రారంభించనున్న కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్
- అప్పటి ఎంపీ, ప్రస్తుత బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ విశేష కృషితో ఏర్పాటు
- స్థలం, నిధులు మంజూరు, ఉపాధ్యాయులు సిబ్బంది కేటాయింపు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల ప్రాంత విద్యార్థులు జాతీయస్థాయి విద్యా ప్రమాణాలు పొందేలా అన్ని పోటీ పరీక్షలో రాణించే విద్యాసంస్థ కేంద్రీయ విద్యాలయం ఏర్పాటయి పుష్కరకాలంగా విజయవంతంగా కొనసాగుతుంది. సిరిసిల్ల ప్రాంత విద్యార్థులు జాతీయ స్థాయి విద్యాసంస్థలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సిరిసిల్లలో అప్పటి కరీంనగర్ ఎంపీ, ప్రస్తుత రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో 2013 సంవత్సరంలో కేంద్రీయ విద్యాలయం కొరకు కృషి చేయగా 2015లో కేవీ మంజూరు అయింది.సిరిసిల్లలోని నేత కార్మికులు ఇతర పరిస్థితుల నేపథ్యంలో పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ, విశేష కృషితో కీవీ వచ్చేలా చేశారు దీంతో అప్పటి కేంద్ర ప్రభుత్వం సిరిసిల్లలో కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేసింది.



అలాగే ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు ఒక్కో తరగతిలో 50 సీట్లను కేటాయిం చింది. దీనికి సంబం ధించిన ఉపాధ్యాయు లు, సిబ్బంది అవసరమైన ఫర్నిచర్‌ను అందిం చింది. అప్పటి నుంచి కేంద్రీయ విద్యాలయం విజయవంతంగా కొనసాగుతుంది కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి తంగళ్ళపల్లిలో స్థలం కేటాయించింది.

**- అప్పుడు మంజూరు... ఇప్పుడు పూర్తి...**

సిరిసిల్లకు కేటాయించిన కేంద్రీయ విద్యాలయం ప్రస్తుతం తంగళ్ళపల్లి పరిధిలో సొంత భవనం నిర్మాణం పూర్తి చేసుకొని 2025 ఏప్రిల్ నుండి అందుబాటులోకి వచ్చింది. అప్పటి కరీంనగర్ ఎంపీ ప్రత్యేక చొరవ విశేష కృషితోనే సిరిసిల్లకు కె.వి మంజూర అయిందని విద్యార్థుల తల్లి దండ్రులు గుర్తు చేసుకున్నారు. దాదాపు ఒక బ్యాచ్ విద్యార్థులు బయటికి రానున్నారు.

**- జూలై 29న ఆన్ లైన్ విధానం ద్వారా కేంద్ర విద్యా శాఖ మంత్రి చేతులమీదుగా ప్రారంభం...**

పీఎంశ్రీ కేంద్రీయ విద్యాలయం సిరిసిల్లను ఆన్ లైన్ విధానం ద్వారా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ జూలై 29న ఉదయం 9 గంటలకు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర విద్యాశాఖ సహాయక మంత్రి డాక్టర్ సుకంతా మజుందర్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర ఇంచార్జి) జయంత్ చౌదరిలు హాజరుకానున్నారు.

# నిబంధనలు ప్రకారం కోడిగుడ్ల సరఫరా టెండర్ల నమోదు చేయాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా - ఆగస్టు 7 లోపు ఆన్ లైన్‌లో టెండర్ దాఖలు చేయాలి
- జిల్లా స్థాయి కోడి గుడ్ల ప్రోక్యూర్ మెంట్ పై నిర్వహించిన ప్రీ బిడ్ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అంగన్వాడి కేంద్రాలు రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు అవసరమైన కోడి గుడ్ల సరఫరా చేసేందుకు నిబంధనలు ప్రకారం టెండర్ దాఖలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి కోడి గుడ్ల ప్రోక్యూర్‌మెంట్‌పై నిర్వహించిన ప్రీ బిడ్ సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పాల్గొన్నారు.ఒక సంవత్సరం పాటు కోడిగుడ్ల సరఫరా టెండర్ ప్రక్రియ పై జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు ఎస్సి,ఎస్టీ, బీసి, మైనారిటీ కేజీబీవీ మధ్యాహ్న భోజన పథకం మినహాయించి ఒక సంవత్సరం పాటు అవసరమైన కోడి గుడ్లు ప్రమాణాల ప్రకారం సరఫరా చేసేందుకు టెండర్ ప్రక్రియ నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.కోడిగుడ్ల సరఫరా టెండర్ ను దాఖలు చేయాలంటే తెలంగాణ లోని కోళ్ల ఫారం గల పౌల్ట్రీ రైతులు గత 3 సంవత్సరాల ఓనర్ షిప్ 2022-25 చూపించే టెండర్లలో పాల్గొనే అవకాశం ఉంటుందని, లీజ్ కోళ్ల ఫారంకు అర్హత లేదని, ఆగ్ మార్క్ సర్టిఫి



కేషన్ ఉండాలని, ఒక కోళ్ల ఫారం 8 జిల్లాల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, టెండర్ డాక్యుమెంట్‌లో ఉన్న గుడ్లలో కనీసం 40 శాతం వరకు సొంతంగా కోళ్ల ఫారం నుంచి ఉత్పత్తి చేయాలని మిగిలినవి పౌల్ట్రీ రైతుల నుంచి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి సర్టిఫికేషన్‌తో టై అప్ చేసుకోవచ్చని అన్నారు.టెండర్ దాఖలు చేసే పౌల్ట్రీ రైతులకు గత మూడు సంవత్సరాలలో ఒక సంవత్సరంలో ఐదు కోట్ల రూపాయల విలువగల గుడ్లు సరఫరా చేసిన అనుభవం ఉండాలని, వార్షిక టర్న్ ఓవర్ 4 కోట్ల పైగా ఉండాలని, అవసరమైన లైసెన్సులు ఉండాలని అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో సంవత్సరం పాటు అవసరమైన కోటి 34 లక్షల 6 వేల 730 కోడిగుడ్లు సుమారుగా అవసరం ఉన్నాయని, ప్రతి కోడి గుడ్డుకు 7 రూపాయల చొప్పున నెక్ రేట్స్ ప్రకారం ప్రభుత్వం చెల్లింపు చేస్తుందని, వీటీ పంపిణీకి ఆసక్తి, అర్హత గల వారు నాన్ రిఫండబుల్ డీడీ 10 వేల రూపాయలు జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రాజన్న సిరిసిల్ల పేరు మీద డిడి తీసి టెండర్ దాఖలు చేయాలని, టెండర్ దక్కిన వారు 1 శాతం ఈ.ఎం.డీ క్రింద 9 లక్షల 38 వేల 471 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు.కోడిగుడ్ల సరఫరా టెండర్ బిడ్ డాక్యుమెంట్ జూలై 29 లోపు డౌన్ లోడ్ చేసుకోని ఆగస్టు 7,2025 సాయంత్రం 4 గంటల లోపు ఆన్ లైన్‌లో, ఆగస్టు 8,2205 సాయంత్రం 4 గంటలలోపు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హల్ నందు టెండర్ డాక్యుమెంట్లు హార్డ్ కాపీలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఆగస్టు 12న టెక్నికల్ బెడ్, 13న ఫైనల్ బెడ్ ఓపెనింగ్ ఉంటుందని పేర్కొన్నారు.టెండర్లను ఆన్ లైన్‌లో ఈ-టెండరింగ్ ప్లాట్ ఫామ్ లో మాత్రమే నమోదు చేయాలని, ఆఫ్ లైన్ విధానంలో అనుమతించడం లేదని అన్నారు. టెండర్ దాఖలు సమయంలో తప్పుడు సమాచారం అందిస్తే సదరు టెండర్‌ను ఏ క్షణంలోనైనా రద్దు చేయడమే కాకుండా బిడ్డను బ్లాక్ లిస్ట్ చేయడం జరుగుతుందని, క్రిమినల్ ప్రాసీక్యూషన్ కూడా చేస్తామని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్ రావు, జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఆయా విద్యాలయాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న నిత్యాన్నదాన సత్రంకు లక్ష విరాళం

**సూర్య, వేములవాడ**



నిజామాబాద్ పట్టణానికి చెందిన మమత-రాజేందర్ వారి కుమార్తె కుమారి జి.రష్మిక పేరున ఆలయ నిత్యాన్నదానం ట్రస్ట్‌కు రూపాయలు లక్ష విరాళంగా ఆలయ సహాయ కార్య నిర్వహణాధికారి జి. శ్రవణ్ కుమార్ గారికి అందజేశారు. అన్నదానానికి విరాళం అందజేసిన దాతలకు కార్యనిర్వహణాధికారి ధన్యవాదాలు తెలియజేశారు.

## పేకాట స్థావరంపై దాడి... కేసు నమోదు...

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామ శివారులో పేకాట స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మోతిరాం తెలిపారు. గ్రామ శివారులోని గుడిసెలో 8 మంది వ్యక్తులు పేకాట ఆడుతు న్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించి 8 సెల్ ఫోన్లు, 6 బైకులు, పేక ముక్కలు, రూ.4630 నగదు సీజ్ చేసి స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

## రామాలయంలో గోదాదేవికి ప్రత్యేక పూజలు

- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ట్రస్ట్ ద్వారా 150 బిందెలు పంపిణి

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రంలోని రామాలయంలో గోదా దేవి ఆండల్ తిరు నక్షత్రం సందర్భంగా సోమవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తండ్రి రాజేశ్వరరావు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మదన్ మోహన్ రావు ట్రస్ట్ ద్వారా రాజేశ్వర్ రావు స్థానిక ప్రజలకు 150 స్టిల్ బిందెలను వితరణగా అందించారు.

## ఏఎస్ఐగా పదోన్నతి పొందిన సత్తయ్య

- అభినందించిన ఎస్పీ మహేష్ బి గీతే

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ సత్తయ్యకు ఏఎస్ఐగా పదోన్నతి పొందగా సిరిసిల్లలో ఎస్పీ మహేష్ గీతే ఏఎస్ఐ సత్తయ్యను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## యాంత్రిక యుగంలో శరీరానికి వ్యాయామం తప్పనిసరి

- జిల్లా ఎస్పీ మహేష్ గీతే

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలోని పవర్ జిమ్ సెంటర్ రెండో వార్షికోత్సవ సందర్భంగా బాడీ బిల్డింగ్ షో,ఫిట్నెస్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.సిరిసిల్ల పవర్ జిమ్ సెంటర్ ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా బాడీ బిల్డింగ్ షో నిర్వహించారు. పలువురు బిల్డర్స్ వచ్చి వాళ్ళ ప్రతిభను కనబరిచారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ మహేష్ గీతే హాజరై కేక్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శరీర దారుఢ్యం పెంపుదలకు క్రీడలతో పాటు జిమ్ము లాంటివి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.నేటి యాంత్రిక యుగంలో ఒక గంట సేపైనా శరీర వ్యాయామానికి సమయం కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శోభారాణి, శ్రీనివాస్, బొల్లి రామ్మోహన్, చొప్పదండి ప్రకాష్, మసియుద్దిన్, జిమ్ సెంటర్ నిర్వాహ కులు కాజా తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణంలోని బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కొరకు ప్రతి ఒక్క కార్యకర్త గ్రామాల్లోకి వెళ్లి బిజెపి కార్యకర్తలను గెలిపించుకోవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రతాప రామకృష్ణ విచ్చేసి, గ్రామ గ్రామంలో బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా హరిహర వీరమల్లు సినిమాలో సనాతన ధర్మాన్ని చాటి చెప్పిన తీరును కొనియాడారు. ఈ సినిమా హిందుత్వ ఐక్యత ఎంత అవసరమో చాటి చెబుతుందని అన్నారు. బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో నాలుగు షోలు ఉచిత ప్రదర్శన ఇవ్వడం జరుగుతుందని, అందరూ కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకొని కుటుంబ సమేతంగా ఈ సినిమాను వీక్షించి హిందు ధర్మం సనాతన ధర్మాన్ని పరిరక్షించేందుకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

# జగిత్యాల

మంగళవారం 29 జూలై 2025




# బీమాతో రైతు కుటుంబాలకు ధీమా

## - సీనియర్ సిటీజేన్స్ రైతులనూ రైతు బీమాలో చేర్చాలని వినతులు

**సూర్య జగిత్యాల అర్బన్**

మరణించిన రైతు కుటుంబాలకు రైతు బీమా ఆర్థికంగా చేదోడు వాదోడుగా నిలుస్తోంది. ఈ పథకాన్ని మరో సంవత్సరం పొడిగించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీంతో 2025-2026 సంవత్సరంకుగాను వచ్చే నెల ఆగస్టు 15 నాటికి ప్రస్తుత రైతు బీమా పథకంలోని జాబితా లోని రైతుల పేర్లను రెన్యూవల్ చేయడం, కొత్త వారి పేర్లను నమోదు చేయడం, అర్హత వయసు నిండిన వారిని జాబితాలో నుంచి తొల గించే ప్రక్రియను వ్యవసాయాధికారులు చేపట్టిన ట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రైతు బీమా పథకానికి 19 ఏళ్ల నుంచి 59 ఏళ్ళ వారే అర్హులు కాగా,60 నుంచి 80 ఏళ్ల వరకున్న సీనియర్ సిటీజేన్స్ అయిన రైతులను సైతం ఈ బీమా పథకంలో చేర్చాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్య దర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ప్రభుత్వంను కోరుతున్నారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు హైదరాబాద్ లో వినతిపత్రం సమర్పించారు.




**- రైతు బీమా పథకం ఇలా...**

19 నుంచి 59 ఏళ్ల వయస్సు వారే అర్హులు కాగా ప్రభుత్వమే ఎల్ఐసికి సామూహిక బీమా చేయించి ప్రీమియం చెల్లిస్తోంది. బీమా లో నమోదైన రైతు ఏ కారణంతో మృతి చెందినా సంబంధించిన మండల వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే వివరాలు పంపుతారు. దీంతో రూ.5 లక్షల బీమా పరిహారం సొమ్మును రైతు నామినీ బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారు. బీమా పథకం ప్రారంభం అయినప్పటి నుంచి ఇప్పటివరకు జిల్లాలో 4,729 మంది రైతులు మృతి చెందగా రూ.229.6 కోట్ల పరిహారం మృతి చెందిన రైతుల కుటుంబాలకు అందిం చారు.

**- బీమా పథకంలో సీనియర్ సిటీజెన్లనూ చేర్చాలి సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్**



రైతు భరోసా పోర్టల్ ప్రకారం జగిత్యాల జిల్లాలో 2.48 మంది రైతులున్నారు. కాగా బీమా పథకంలో మాత్రం ఆ సంఖ్య తక్కువగా ఉంది. జిల్లాలో ఏటా రైతు బీమా పథకంలో నమోదు అవుతున్న వారి సంఖ్య పెరుగుతుండగా ఇంకా ఈ పథకంలో చేరని అర్హులైన దాదాపు 20 వేల సీనియర్ సిటిజెన్లయిన 60 నుంచి 80 వరకున్న రైతులను ఈ సారి చేర్చేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు వినతిపత్రం సమర్పించాము.

## ప్రజావాణికి 93 దరఖాస్తులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 93 ఫిర్యాదులు, వినతులను ఆర్డీఓలతో కలిసి అదనపు కలెక్టర్ బి.ఎస్ లత స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సాను కూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల ఆర్డీఓలు మధు సుధన్, జివాకర్ రెడ్డి, డిఆర్డివో రఘు వరన్, డిపివో మదన్ మోహన్, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు, కలెక్టరేట్ పర్య వేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

**సూర్య మెట్‌పల్లి**



పట్టణానికి చెందిన ఉమతుల్ రషీదాకు మంజూరైన ఒక లక్ష అరవై వేయిల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ షాకీర్ సిద్ధికి ఆయన నివా సంలో లబ్ధిదారు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ నదీమ్ పాల్గొన్నారు.

## ఇంటి పెద్దను కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం

**సూర్య గొల్లపల్లి**



గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన ఇంటి పెద్దను కోల్పోయిన ఇరు కుటుంబాలకు పద్మశాలి మండల సంఘం సభ్యులు అండ గా మేమున్నామంటూ ఆర్థిక సహకారం అందించి మానవత్వం చాటుకు న్నారు. రాఘవపట్నం గ్రామానికి చెందిన ఒడ్నాల మల్లేశం,కొలిపాక రాజే శంలు అనారోగ్యంతో ఇతర కారణాలతో కొద్దిరోజుల క్రితం మృతి చెందగా పద్మశాలి మండల సంఘం ఆధ్వర్యంలో వారి కుటుంబాలకు ఆర్థిక సహ కారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి ప్రతి ఒక్కరు తమకు తోచిన విధంగా ఆర్థిక సహకారం అందించి అండగా ఉండాలని కోరారు. మానవ సేవే మాధవ సేవ అన్న సూక్తితో ఆర్థికంగా వెనుకబడి ఉన్న కుటుంబాలకు అండగా ఉండాలన్నారు. మాన వతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందించిన దాతలకు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చందోలి మాజీ సర్పంచ్ అలిశెట్టి రవీందర్,రాపల్లె మాజీ ఎంపిటిసి కొక్కుల భూమ య్య, మండల పద్మశాలి సంఘం కార్యదర్శి అంకం భూమయ్య, గొల్లపల్లి పట్టణ అధ్యక్షులు చౌటపల్లి తిరుపతి, కోశాధికారి అంకం లింబాద్రి, రాఘ వపట్నం మాజీ ఉపసర్పంచ్ ఒడ్నాల ఆంజనేయులు, సంఘం అధ్యక్షులు వెంగల్ దాస్ మల్లేశం, ప్రధాన కార్యదర్శి అంకం గణేష్, కొలిపాక రాజే శం, కొలిపాక నారాయణ, కొలిపాక రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిధుల దుర్వినియోగం పట్ల కలెక్టర్‌కు ఫిర్యాదు

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలో టియుఎఫ్ఐడిసి నిధులతో చేపట్టిన సిసి రోడ్లు,మురికి కాల్వల నిర్మాణ పనులు నాసిరకంగా నిర్మించడంతోపాటు,సదరు కాంట్రా క్టర్ నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్‌కు రాయికల్ పట్టణ తాజా మాజీ కౌన్సిలర్ తురగ శ్రీధర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో భాగంగా టియు ఎఫ్ఐడిసి నిధుల ద్వారా వివిధ కాలనీలలో చేపట్టిన సిసి రోడ్లు,మురికి కాలువల నిర్మాణం సరైన నాణ్యత ప్రమాణాలు పాటించ కుండా నాసిరకంగా నిర్మించడంతో పాటు, ఇట్టి పనులకు మంజూరైన 82 లక్షల రూపాయలు నిధుల దుర్వినియోగం జరిగిందని అన్నారు. కాంట్రాక్టర్ ఇష్ట రాజ్యాంగ ప్రతిపాదించిన ప్రదేశాలలో కాకుండా,నిబంధనలకు విరు ద్ధంగా సిసి రోడ్లు,మురికి కాల్వలను నిర్మించి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలగ చేస్తున్నాడని, కాలనీలలో మురికి కాల్వల నిర్మాణాలను మొదలుపెట్టి అసంపూర్తిగా వదిలేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. పట్టణ అభివృద్ధికి కేటాయించిన 82 లక్షల నిధులు దుర్వినియోగం కావడం పట్ల న్యాయవిచారణ జరిపించి,పట్టణ ప్రజలకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు ఆయన తెలిపారు.

## 2లక్షల 50వేల రూపాయల ఎల్వోసి అందజేసిన ఎమ్మెల్యే

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలం నరసింహుల పల్లె గ్రామానికి చెందిన హ్యామర కౌసర్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడు తుండగా గ్రామ మాజీ సర్పంచ్ ప్రభా కర్ కౌసర్ ఆరోగ్య పరిస్థితిని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే నిమ్స్ లో చికిత్స నిమిత్తం 2 లక్షల 50వేల రూపాయల ఎల్వోసిని కౌసర్ కుటుంబ సభ్యులకు ఈ రోజు హైదరాబాద్‌లో అందజేశారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని, కౌసర్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## పాత్రికేయులను పరామర్శించిన జువ్వాడి నర్సింగరావు

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల సూర్య దినపత్రిక పాత్రికేయులు గోరువంతుల నారాయణకు ఇన్ఫెక్షన్ కారణంగా కాలును తొలగించడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు సోమవారం కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన ఎకిన్ పూర్ గ్రామంలో గల నారాయణ స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే సీనియర్ పాత్రికేయులు అలీ నవాబ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని వారి స్వగృ హానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్,కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి,కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు రంగంలో ఉద్యోగాలకు ఈ నెల 30 న ఇంటర్వ్యూలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగాలకు ఈ నెల 30న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని జిల్లా ఉపాధి కల్పనాధికారి సత్తమ్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10 ఫార్మసిస్ట్ పోస్టులకు డి, బి ఫార్మసి చదివిన వారు ఉత్తీర్ణులు అని, 10 సిఎస్ఏ, 10 ఆడిట్ అసిస్టెంట్ పోస్టులకు ఎస్సెస్సి, ఇంటర్, డిగ్రీ చదివిన 18 నుండి 30 సంవత్సరాల లోపు వయసు గల యువతీ యువకులు ఈ నెల 30 న ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు, కలెక్టరేట్ భవన సముదాయంలోని రెండవ అంతస్తులో గల జిల్లా ఉపాధికల్పనాధి కారి కార్యాలయం, రూం నంబర్ 218 లో నిర్వహించే జాబ్ మేళాకు ధ్రువ పత్రాలతో హాజరు కావాలని సూచించారు.

## హెపటైటిస్ వ్యాధిపై ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించాలి

**- జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



హెపటైటిస్ వ్యాధిపై ప్రజ ల్లో విస్తృతమైన అవగాహన కల్పిం చాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు. సోమ వారం ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం పురస్కరించు కొని స్థానిక ఐఎంఏ హాల్ లో వైద్యాధికారులకు అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ పరీక్షలు, వ్యాక్సినేషన్, చికిత్సకు ప్రోత్సహించడం వలన మరణాలను తగ్గించవచ్చన్నారు. హెపటైటిస్‌ను విచ్ఛిన్నం చేయండి అనేది ఈ సంవత్సరం థీమ్. గ్యాస్ట్రోఎంటరాలజీ వైద్య నిపుణులు డాక్టర్ సాయి డాక్టర్ ప్రదీప్ స్లైడ్ షో ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ సెక్రటరీ డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్ వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ లక్ష్యం

## - 18 గంటలు ప్రజల కోసమే పనిచేస్తున్నా - పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. మండలంలోని గౌరెడ్డిపేట, ముత్తారం గ్రామాల్లో సోమవారం రూ.90 లక్షల రూపాయల నిధులతో పలు డ్రైనేజిలు, సిసి రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, ముత్తారం గ్రామంలో మహిళా సంఘం భవనాన్ని ప్రారంభోత్సవం చేసి అలాగే గౌరెడ్డిపేట, ముత్తారం గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. ఈ





సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి అందజేసినట్లు తెలిపారు.గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, సింగిల్ విండో నర్సింహా రెడ్డి, నుగిళ్ల మల్లన్న, సయ్యద్ మస్రత్, సందనవేణి రాజేందర్, కలవేణి మహేందర్, ఏడల్లి శెంకర్, ముత్యాల నరేష్, ఆర్కుటీ సంతోష్, కడర్ల శ్రీనివాస్, కట్కూరి సుధాకర్ రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, పోల్సని మల్లేష్, కొమ్ము కర్ణాకర్, కొమ్ము అభిలాష్, చిట్టావేన మోహన్, నల్లగొండ కుమార్, గుర్రం రమేష్, ఏద్దు కుమార్, కోట శరత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అశ్రు నయనాలతో రాజమ్మకు కన్నీటి వీడ్కోలు

## - మాజీ సర్పంచ్ సత్యనారాయణరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఈద రాజమ్మ (63) అంతిమయాత్ర కన్నీటి వీడ్కోల్‌తో కొనసాగింది. ఈదరాజమ్మ గతంలో సర్పంచ్‌గా, ఎంపీపీగా ప్రజలకు సేవలు అందించారు. రాజమ్మ భర్త ఈద సత్యనారాయణ రెడ్డి గతంలో ఐదు మార్లు గ్రామ సర్పంచ్ గా సేవలు అందించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచారు. అందరి నోటిలో నానే ఈద దంపతుల కుటుంబంలో రాజమ్మ ఆదివారము రాత్రి అనారోగ్యంతో కరీంనగర్‌లోని ఓ ఆసుపత్రిలో మృతి చెందారు. కాగా సోమవారం స్వగ్రామం గంగారంలో దహన సంస్కారాలు నిర్వహించారు. ఈదరాజమ్మ మృతి చెందడంతో ప్రజలు కన్నీటిపర్వంతమయ్యారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, ఐడీసీ మాజీ చైర్మన్ ఈద శంకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గోప





గోని సారయ్య గౌడ్‌లు రాజమ్మ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు. మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీలు గోపగోని సారయ్య గౌడ్, నూనెటి సంపత్ యాదవ్, బాలే మల్లేశ్వరి సమ్మయ్య, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతి రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గూడెపు జనార్ధన్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి, మాజీ ఎంపిటీసీ కదురు మానస సతీష్‌లతో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు, మార్కెట్ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ వార్డు సభ్యులు, ఆయా పార్టీల నాయకులు, గ్రామస్తులు అంతిమయాత్రలో పాల్గొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

**- ఈద రాజమ్మ నేత్రాలు సజీవం**

ఈదరాజమ్మ నేత్రాలు సజీవంగా ఉంటాయని సదాశియ ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. గంగారం గ్రామంలో ప్రప్రథమంగా నేత్రదానం చేసిన ఈద రాజమ్మ కుటుంబానికి మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు అభినందనలు తెలిపారు. ఈద రాజమ్మ కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ నేత్రదానంపై అవగాహన కల్పించగా ఒప్పుకోవడంతో,సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో ఎల్‌విపి టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో కార్నియాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపించినట్లు తెలిపారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన ఆమె భర్త ఈద సత్యనారాయణ రెడ్డి కుమారుడు రఘోత్తం రెడ్డి, కూతురు మాధవి, సహకరించిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్‌లకు సదాశయ ఫౌండేషన్ అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె భర్త సత్యనారాయణ రెడ్డికి సర్టిఫికెట్స్ అందజేశారు.



# అడ్రియాల గనిపై 4 హెక్టర్‌ల భూమి చదును

## - 6 వేల మొక్కలు నాటడానికి ప్రణాళిక

## - త్వరలో సిఅండ్‌ఎండి నేనావత్ బలరాం నాయక్ చేతుల మీదుగా....

**సూర్య, సెంటినరీ కాలనీ**

దేశంలోనే అతిపెద్ద గని ఆవరణలో మొక్కలు నాటడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. గని ఆవరణలో 4 హెక్టర్‌ల భూమిని చదును చేశారు. ఇందులో 6 వేల మొక్కలు నాటడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. రోడ్ల పక్కన అవెన్యూ ప్లాంటేషన్ కింద 2 వేల మొక్కలు నాటాలని నిర్ణయించారు. త్వరలో సిఅండ్‌ఎండి నేనావత్ బలరాం నాయక్ చేతుల మీదుగా మొక్కలు నాటుతామని జీఎం కొలిపాక నాగేశ్వరరావు తెలిపారు.






# ఫ్రీ హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## - మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య మంథని**



ట్రైమ్ న్యూరో కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ విక్రాంత్ సింగ్ ఎండీ స్వయంగా అగస్టు 03న కరీంనగర్‌లో నిర్వహించే ఫ్రీ హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కోరారు. నరాల బల హీనతతో బాధపడే వారికి ఈ క్యాంపు ద్వారా లైఫ్‌లాంగ్ హెల్త్ కార్డు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. హెల్త్ కార్డు ద్వారా వచ్చే వారికి ఫీజులో రాయితీతో పాటు డాక్టర్ స్వయంగా వైద్యసేవలు అందిస్తారని, అలాగే వైద్యపరీక్షలు, మందు ల్లో రాయితీ ఉంటుందన్నారు. డాక్టర్ విక్రాంత్ సింగ్ తాత మహవీర్ సింగ్ ముత్తారం మండలం పారుపల్లిలో ఉపాధ్యాయుడిగా పని చేశారని, ఈ క్రమంలో ఈ ప్రాంతంపై ఉన్న మమకారంతో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు ఈ హెల్త్ క్యాంపులో పాల్గొని ఉచితంగా పరీక్షలతో పాటు మందులు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# చదువులో రాణించిన విద్యార్థులకు ప్రోత్సాహకం

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని నిట్టూరు పాఠశాలలో వావిలాల రవీందర్ రావు, వావిలాల వెంకట రమణా రావులు 2024-2025 ఫలితాల్లో ముగ్గురు విద్యార్థులు కుంభాల నిత్యామేన, పోతని ఐశ్వర్య, జంజీరాల రూపప్రియ జిల్లా స్థాయిలో ప్రతిభ కనపరచినందుకు ఒక్కొక్కరికి 10 వేల రుపాయల చొప్పున అంద జేశారు. అంతేకాకుండా 500లకు పైగా మార్కులు సాధించిన 9 మందికి ఒక్కొక్కరికి వేయి రూపాయలు అందించినారు. వీరిలో 2 విద్యార్థులు బాసర ట్రిపుల్‌ఐటీలో సీటు సాధించి నందుకు పాఠశాల ఉపాధ్యాయులను అభినందిస్తూ అందరికీ మిఠాయి పంచారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్న వావిలాల సోదరులను ఉపాధ్యాయులు తల్లి దండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఉపాధ్యాయులు లక్ష్మయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సిఅర్‌పి కుంభాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# షి టీం సేవలపై విద్యార్థులకు అవగాహన

**సూర్య - పెద్దపల్లి రూరల్**



రామగుండం సీపీ ఆదేశాల మేరకు షీ టీమ్ ఇంచార్జ్ ఎస్ఐ లావణ్య ఆధ్వర్యంలో పెద్దపల్లి మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో షి టీం సేవలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యురాలు స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలు, మాదక ద్రవ్యాల వినియోగ ప్రమాదాలు వంటి అంశాలపై విద్యార్థులకు వివరించారు. మహిళల రక్షణ కోసం బస్టాండ్లు, ప్రధాన కూడళ్ళు, కళాశాలల వద్ద షీ టీమ్ సభ్యులు ఎప్పటికప్పుడు మౌకికంగా నిఘా పెడుతుండటం జరుగుతుందని తెలిపారు. వేధింపులు ఎదురైతే 6303923700 నంబర్‌కు ఫోన్ చేయాలి, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని భరోసా ఇచ్చారు. అదే విధంగా, సైబర్ మోసాలు, లోన్ యాప్‌ల పేరుతో జరిగే చీటింగ్‌ల నుంచి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటువంటి మోసాలకు గురైన వారు సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 లేదా ప్రమాద సమయంలో 100 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, హెడ్‌మాస్టర్ మాధురి, విద్యా కమిటీ చైర్‌పర్సన్ సబ్బు రాజకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 204 పండ్ల మొక్కలను నాటిన సింగరేణి సీఎండి ఎస్.బలరాం

## - ఈ మొక్కలతో కలిపి ఇప్పటి వరకు సీఎండీ ఒక్కరే నాటిన మొక్కలు 19,775

## - పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి సీఎండీ బలరాం నాయక్

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండి నేనావత్ బలరాం నాయక్ సోమవారం (28న) కొత్త గూడెం బంగ్లోస్ ఏరియాలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా 204 మొక్కలను స్వయంగా నాటారు. చైర్మన్ మరియు ఎండి నేనావత్ బలరాం నాయక్ 2019 జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాడు 108 మొక్కలు నాటి అప్పటి నుంచి తాను ఒక్కరే సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో మొక్కలు నాటుతూ వస్తున్నారు. సోమవారం నాడు నాటిన మొక్కలతో కలిపి ఆయన ఇప్పటివరకు 19775 మొక్కలను నాటడం విశేషం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మొక్కలు నాటే కార్యక్రమంలో కార్మికులను ఉద్యోగులను వారి కుటుంబ సభ్యులను కూడా భాగస్వామ్యులను చేయాలని పర్యావరణ పట్ల గల అభి



మానంతోనే తాను మొక్కలు నాటుతూ వస్తున్నానని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వ సంస్థల బాధ్యతగా భావించ కూడదని ప్రతి ఒక్కరు తగువంతుగా కనీసం మూడు మొక్కలు నాటాలన్నారు. పండ్ల మొక్కలను పెంచడానికి ఎవరైనా ముందుకొస్తే వాటిని సింగరేణి సంస్థ ఉచితంగా అందిస్తుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు సమీప గ్రామాల్లో 2 కోట్ల 29 లక్షల పండ్ల మొక్కలను ప్రజలకు పంపిణీ చేశామని, సమీప గ్రామాల్లో ప్రజలు వీటిని పెంచుతూ ఫలాలను పొందుతున్నారని తెలిపారు. సింగరేణి సంస్థ ఇప్పటికే ఐదు కోట్ల 47 లక్షల మొక్కలను 15,231 హెక్టార్లు నాటి వాటి బోనాలుగా పెంచుతుందని తెలియజేశారు. భావితరాల వారికి మనం ఆస్తులు ఇవ్వాల్సిన అవసరం లేదని, మొక్కలు పెంచితే అవి వారికి ఆస్తులు కన్నా గొప్పదైన పచ్చని వాతావరణం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి.సత్య నారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి . సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు, జీఎంలు ఐత మనోహర్ (సిపిపి), బి.సైదులు (ఎన్విరాన్మెంట్), వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు నలజాల రాధాకృష్ణ, ఏ.రవికుమార్, పాలపర్తి ఎలీషా, డి.శ్రీనివాసరావు, జీవి కిరణ్ కుమార్,సిహెచ్ లక్ష్మీనారాయణ, డి.వెంకటేశ్వర్లు, మురళీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షు, టై, బెల్టుల పంపిణీ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం తారుపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగి నాంపల్లి ప్రశాంత్, సాఫ్టేర్ ఇంజనీర్లు కొట్టే స్రవంతి, బిల్లా హరీష్, చింటూలు షు, టై, బెల్టుల పంపిణీ చేశారు. సుమారు రూ 20 వేల సొంత ఖర్చులతో విద్యార్థులకు వస్తువులు పంపిణీ చేసిన ప్రభుత్వ ఉద్యోగి నాంపల్లి ప్రశాంత్ సాఫ్టేర్ ఇంజనీర్లు కొట్టే స్రవంతి, బిళ్ళ హరీష,చింటూ లను ఎంఈఓ మహేష్ ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయబృందం అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరాలని,వితరణ చేసే మనసు అందరికీ ఉండదని పాఠశాల అభివృద్ధిలో భాగంగా వితరణ చేసిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు వీరిని స్ఫూర్తిగా తీసుకొని మున్ముందు మీరు కూడా జీవితంలో మంచిగా స్థిరపడి,ఇలాంటి కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు మధు ఉపాధ్యాయ బృందం యు.సంపత్,ఏ.శ్రీనివాస్, కే రమాదేవి,కే.స్వరూప, ఎన్.నాగయ్య, కే.సత్య ప్రకాష్ రావు, ఎస్. రాజమౌళి, టి.స్వరూప సిఆర్పి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల హెడ్ బాయ్‌గా బంగారు అక్షయ్ విజయం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**




కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల ఆదర్శ పాఠశాలలో గత శనివారం నిర్వహించిన హెడ్ బాయ్ ఎన్నికల్లో కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన బంగారు అక్షయ్ విజయం సాధించారు. మండల కేంద్రమైన కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీటీసీ బంగారు లావణ్య రమేష్ ల కుమారుడు బంగారు అక్షయ్ ఆదర్శ పాఠశాలలో గత శనివారం నిర్వహించిన బ్యాలెట్ ద్వారా జరిగిన ఎన్నికల్లో సోమవారం లెక్కింపులో అధిక మెజార్టీతో ఎన్నిక కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఆలోచనల తో నాయకత్వ లక్షణాలు పులుముకున్న అక్షయ్ ఆదర్శ పాఠశాలలో విద్యార్థి నాయకునిగా ఎన్నిక కావడం పట్ల పలువురు అభినందనలు వ్యక్తం చేస్తూ ముందు ముందు విద్యార్థి నాయకునిగా అక్షయ్ మరెన్నో పదవులు పొందాలని ఆకాంక్షించారు.

## వన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**- తెలంగాణ చౌరస్తా ఆటో స్టాండ్ వద్ద మొక్కలు నాటిన కాంగ్రెస్ నాయకులు**

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు సోమవారం రోజున 8వ కాలనీ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తా ఆటో స్టాండ్ వద్ద వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండేటి రాజేష్, INTUC ఉపాధ్యక్షులు పదావత్ శంకర్ నాయక్, మాజీ కార్పొరేటర్ షాగంటి శంకర్ తదితరులు పాల్గొన్నారు. ప్రకృతిని కాపాడితే, ప్రకృతి మనల్ని కాపాడుతుంది వనమే మనం. మనమే వనం అనే ధ్యేయంతో ప్రతి ఒక్కరు కనీసం రెండు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అటవీ శాఖ ఈ సంవత్సరం 18 కోట్ల మొక్కలు నాటే లక్ష్యంతో ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తుండగా, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు అందరూ భాగస్వాములవుతున్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు స్థానిక ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. ప్రముఖులుగా మార్కరాజు, మల్లారెడ్డి, తిరుపతి రెడ్డి, అనుము రాములు, కిషన్ నాయక్, యాదగిరి, దేవనపల్లి చక్రపాణి, మెరుగు రాజేష్, విరా రెడ్డి, సారయ్య నాయక్, మేకల అజయ్, పూజారి రాకేష్, మోతుకు అవినాష్, తాటిపల్లి దేవయ్య, బొల్లం రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు పంపిణీ చేసిన పభుత్వ కళాశాల విద్యార్థులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదిత వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా నేడు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి జగిత్యాల కళాశాల విద్యార్థులు వివిధ రకాల మొక్కలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు మాట్లాడుతూ ఈ సంవత్సరం వనమహోత్సవ ప్రతిపాదిత నేపథ్యమైన " ఏక్ పౌధా మా కే నామ్" అనుగుణంగా కళాశాల విద్యార్థుల చేత వివిధ రకాల మొక్కలను సామాన్య పౌరులకు అందజేశామని ఆ మొక్కను వారి తల్లి జ్ఞాపికగా పెంచుకోవాలని,సంరక్షించాలని కోరామని తెలియజేశారు. దీనిలో భాగంగా మామిడి,జామ,పత్రి,నిమ్మ,దానిమ్మ, సపోటా, భోగన్విలియా అలంకరణ మొక్కలను పంపిణీ చేయడం జరిగింది. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, వన మహోత్సవ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణకు,మొక్కల సంరక్షణలో, కాలుష్య నివారణకు తోడ్పడుతుందని, భావితరాలకు ఆహ్లాదకరమైన పర్యావరణాన్ని అందజేయడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కళాశాల విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎన్ సంగీత రాణి, డాక్టర్ జి శ్రీలత, డి సుజాత, ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ప్రమోద్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ చంద్రయ్య, డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ వాసవి, నీరజ, రామచంద్రం, మల్లికార్జున్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**- పోస్టర్ ఆవిష్కరించిన మాదిగ ఐక్యవేదిక నాయకులు**

**సూర్య గంభీరావుపేట**



ఈనెల 30న సిరిసిల్లలో నిర్వహించే మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మండల మాలల ఐక్యవేదిక నాయకులు బర్కుటం తిరుపతి నాయకులు కోరారు. ఆదివారం మండల కేంద్రంలో మాదిగల ఆత్మీయ సమ్మేళనం పోస్టర్‌ను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. సిరిసిల్ల కే కన్వెన్షన్ హాల్‌లో కార్యక్రమము ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలో ఉన్న మాదిగ మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరవుతారని, ఆత్మీయ సన్మాన మహోత్సవ సభకు మండలంలోని ప్రతి గ్రామం నుండి మాదిగ కులస్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇరిగి సందీప్, ఇరిగి పరశురామ్, ఎర్రోళ్ల శ్రీహరి, బండమీద దేవయ్య, శనిగరపు శ్రీనివాస్, ప్రవీణ్, రాజు, తిరుపతి, పురుషోత్తం, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి...

**- తోట ఆగయ్య**

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రజాదరణ పొందిన కేటీఆర్‌పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బురదజల్లే ప్రయత్నంలో భాగంగా సీఎం రమేష్ తో తప్పుడు మాటలు మాట్లాడిస్తున్నాడని భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తోట ఆగయ్య మాట్లాడుతూ రాష్ట్ర పరిపాలన చేతగాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రజాధరణ పొందిన కేటీఆర్‌పై ఎంపీ రమేష్‌తో తప్పుడు మాటలు మాట్లాడిస్తున్నాడని ఆరోపించారు. ఇలాంటి తప్పుడు మాటలకు ఎవరు భయపడలేరని హెచ్చరించారు. కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎంపీ రమేష్ ఇద్దరు బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారటీలతో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేక ప్రజల నుండి వ్యతిరేకత వస్తున్న నేపంతో ప్రజల దృష్టిని మళ్లించేందుకు తప్పుడు ప్రకటనలు చేయిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ వ్యతిరేకైనా చంద్రబాబు కనుసన్నలో సీఎం రమేష్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా కేటీఆర్ ఇచ్చిన సవాల్ను స్వీకరించి బహిరంగ చర్చకు రావాలని తోట ఆగయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గజబింకార్ రాజన్న,న్యాల కొండ రాఘవరెడ్డి, దార్ల సందీప్,గుండారపు కృష్ణారెడ్డి,సుంకపాక మనోజ్,కంచర్ల రవి,ఇమ్మనేని అమర్ రావు,గుండు ప్రేమ్ కుమార్,శ్రీనివాస్ రెడ్డి,ఎస్.కె అప్రోజ్,ముంద అనిల్,మహేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మీర్జంపేటలో విచారణ నిర్వహించిన సంక్షేమ అధికారులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మిర్జంపేట గ్రామంలో మూల రాజయ్య అనేవృద్ధుడిని కన్న కొడుకులు పోషించడం లేదని సోమవారం వివిధ పత్రికల్లో వచ్చిన కథనాలకు జిల్లా సంక్షేమ అధికారులు స్పందించారు. గ్రామానికి వెళ్లి రాజయ్య విషయమై విచారణ చేయగా బంధువులు ఎవరో మృతి చెందడం వల్ల వెళ్ళినట్లు గ్రామస్తులు తెలిపారు. కాగా రాజయ్య ఇంటికి తాళం వేసి ఉండడంతో రాజయ్యను తీసుకొని కుమారులు ఇద్దరినీ కలెక్టర్ కార్యాలయానికి రావలసిందిగా కోరినట్లు సంక్షేమ శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి స్వర్ణలత పేర్కొన్నారు.

## జాతీయ కార్మిక సదస్సుకు జగిత్యాల జిల్లా నాయకులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**





స్విట్జర్లాండ్‌లోని జెనీవా కేంద్రంగా పని చేసే బిల్డింగ్ అండ్ వుడ్ వర్కర్స్ ఇంటర్నేషనల్ (బిడబ్ల్యూఐ) అనే అంతర్జాతీయ కార్మిక సంఘాల సమాఖ్య భారత విభాగం అనుబంధ సంఘాల వార్షిక సమావేశానికి జగిత్యాల కేంద్రంగా పనిచేస్తున్న ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్‌కు ఆహ్వా నం అందింది. ఈ నెల 29 నుంచి 31 వరకు ఉత్తర్ ప్రదేశ్‌లోని ఆగ్రాలో జరిగే బిడబ్ల్యూఐ నేషనల్ విమెన్స్ కమిటీ సమావేశానికి అడువాల జ్యోతి, ఇండియన్ అఫిలియేట్స్ కౌన్సిల్ సమావేశానికి సైండ్ల రాజిరెడ్డిలు ప్రవాసి మిత్ర ప్రతినిధులుగా పాల్గొంటారు.

# ఎక్సైజ్ శాఖకు ఉన్న మంత్రి విద్యాశాఖకు లేడెందుకు?

## - ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి విష్ణు

**సూర్య, జమ్మికుంట**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 18 నెలల పాలనలో 24 గంటల పాటు ప్రజలకు మద్యం తాగించడానికి మంత్రిని నియమించి, విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని కేటాయించకపోవడం సిగ్గు చేటని, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి విష్ణు విమర్శించారు విద్యారంగ సమస్యలు పరిష్కారం కావడం లేదని, ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ, గురుకులాలను ఎత్తివేసే కుట్ర చేస్తున్నారని వెంటనే స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు విష్ణు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయడంలో హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిల విడుదల లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పట్టించుకోకుండా వారి చదువులకు నిధులు లేవు కానీ హెలికాప్టర్లల్లో మంత్రులు దుబారాగా తిరగడానికి నిధులు వస్తున్నాయని, గురుకులాల్లో ఫుడ్ పాయిజన్లు జరిగి విద్యార్థులు అనారోగ్య బారిన పడుతున్న వారిని



పట్టించుకోకపోవడం లేదని,ఫుడ్ పాయిజన్ సమస్యకు పరిష్కారం చూపడం లేదని, రాష్ట్రంలో విద్యారంగానికి ప్రత్యేక మంత్రి లేకపోవడం ద్వారానే సమస్యలు పేర్కొన్నాయని సీఎం రేవంత్ రెడ్డి తన వద్ద విద్యాశాఖ పెట్టుకొని ఎవరిని కలవకుండా సమస్యలు పరిష్కరించడం లేదని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీ అరికట్టడంలో, విద్యా హక్కు చట్టం అమలు చేయడంలో, ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయకుండ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, ఆ వారం రోజుల్లో ఫీజు బకాయిలు విడుదల చేయకపోతే ప్రభుత్వంపై మిలిటెంట్ ఉద్యమాలు నిర్వహిస్తామని విష్ణు హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అభిలాష్, నవీన్, కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలను ముందటేసుకోకపోతే బండికి పూట గడవదు

## - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య, కరీంనగర్**

రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కోసం చిత్త శుద్ధితో ముందుకు వెళ్తుంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో బిల్లు పెట్టకుండా ప్రజలను తప్పుదోవ పట్టించడానికి కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ తొండి మాటలు మాట్లాడుతున్నాడని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి నాయకులకు ప్రజలను తప్పుదారి పట్టించడం వెన్నతో పెట్టిన విద్య అని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల బిసి సంఘాలు ఒకవైపు హర్షం వ్యక్తం చేస్తుంటే బండి సంజయ్ బిసి సంఘాలను తప్పుబడుతున్నాడని రెండు పర్యాయాలు ఎంపీగా బిసి సంఘాల మద్దతు లేనిదే గెలిచారా అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు.ఓసీలుగా చలామణి అయిన ప్రధాని మోడీ కులాన్ని కూడా 40 ఏళ్ల క్రితం బిసిలలో చేర్చిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదే అని నరేందర్ రెడ్డి అన్నారు.ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వార్తల్లో ఉండడం కోసం నిరంతరం



ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చౌకబారు ఆరోపణలు చేస్తున్నాడనీ ఇప్పటికైనా కౌశిక్ రెడ్డి పద్ధతి మార్చుకోకపోతే కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు కలిసి తరిమికొట్టే రోజు వస్తుందని నరేందర్ రెడ్డి హెచ్చరించారు.ఈ విలేఖరుల సమావేశంలో కొరివి అరుణ్ కుమార్, బానోతు శ్రవణ్ నాయక్, సమద్ నవాబ్, దండి రవీందర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కీర్తి కుమార్, పెద్దిగారి తిరుపతి, అస్తపురం రమేష్, నెల్లి నరేష్, మిరాజ్, కొట్టె ప్రభాకర్, మాసుం ఖాన్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పారమిత హెరిటేజ్ పాఠశాలలో నమూనా ఎన్నికలు...

**సూర్య, కరీంనగర్**

స్థానిక కొత్తపల్లి మండలం,పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో విద్యార్థి మంత్రి మండలిని ఎన్నుకోవడానికి ఎన్నికలను నిర్వహించారు. దానిలో భాగంగా హెడ్ బాయ్, హెడ్ గర్ల్, క్రీడా రంగానికి, క్రమశిక్షణ రంగానికి, సాంస్కృతిక రంగానికి లీడర్లను,డిప్యూటి లీడర్లను ఇ-బ్యాలెట్ విధానంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు వారి ఓటుహక్కును వినియోగించుకొని ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే బూత్ అధికారులుగా, ఎలక్షన్ అధికారులుగా ప్రిసైడింగ్ అధికారిగా పలు విధులను విద్యార్థులు నిర్వహించడం జరిగింది. విద్యార్థులందరూ ఆసక్తిగా వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు.పాఠశాల అధినేత డా.ఇ.ప్రసాద్ రావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఓటు హక్కు వినియోగించుకుని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయులను విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే సమాజంలో ఓటుకు ఉన్న ప్రాధాన్యతను, విలువను తెలుపుతూ నేటి బాలలే




రేపటి భావి భారత పౌరులని భవిష్యత్తులో ఈ విద్యార్థులే రాష్ట్ర, దేశ రాజకీయాలలో కీలక బాధ్యతలు నిర్వహించినా ఆశ్చర్య పోనవసరం లేదని అన్నారు.విద్యార్థుల నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించే దిశగా మరియు ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే దిశగా ఈ ఎన్నికలు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన,రష్మిత,అనూకర్ రావు,రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, టి.యస్.వి.రమణ, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు నాగరాజు, రాము,సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో

# ప్రపంచ ప్రకృతి సంరక్షణ దినోత్సవం - 2025

**సూర్య, కరీంనగర్**

గవర్నమెంట్ డిగ్రీ కళాశాల (స్వయం పాలిత), కరీంనగర్లో జూలై 28న ప్రపంచ ప్రకృతి సంరక్షణ దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. డి. వరలక్ష్మి మాట్లాడుతూ, "ప్రకృతి మన మాతృస్వరూపం. దానిని సంరక్షించడం మన ప్రతి ఒక్కరి బాధ్యత" అన్నారు. లైఫ్ సైన్స్ విభాగాధిపతి, సమన్వయకర్త డాక్టర్ నల్ల మనోజ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థుల్లో ప్రకృతి పట్ల అవగాహన పెంచడమే ఈ దినోత్సవ ఉద్దేశమని తెలిపారు. అదనపు విద్యా సమన్వయకర్త డా. విద్య ప్రకృతి, జీవవైవిధ్య పరిరక్షణపై కీలకమైన అంశాలు వివరించారు. లెక్చరర్లు డా. బుంగా తిరుపతి, రవళి, డా.ఆర్. దేవేందర్ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అవసరం, మొక్కలు నాటి వాటిని పరిరక్షించాల్సిన అవసరం గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు స్వచ్ఛందంగా మొక్కలు నాటి, ప్రకృతి పరిరక్షణపై నినాదాలు ప్రదర్శించి తమ బాధ్యతను చాటిచెప్పారు. ఈ సందర్భంగా ప్రకృతి సంరక్షణపై పోస్టర్ ప్రదర్శన,



నినాద పోటీలు, మొక్కల పంపిణీ కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి.

# నేడు రాజన్న గోశాలలో వనమహోత్సవం

## - మొక్కలు నాటనున్న ప్రభుత్వ విప్, కలెక్టర్

**సూర్య, వేములవాడ**

దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంకు సంబంధించిన తిప్పాపురంలో గోశాలలో మంగళవారం ఉదయం 9 గంటలకు వనమహోత్సవ కార్యక్రమం ఆలయ కార్యనిర్వాహణాధికారి రాధాబాయి ఆధ్వర్యంలో దేవస్థాన సిబ్బందితో కలిసి జరుగనుంది.ఈ వనమహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొని, వివిధ రకాల మొక్కలను నాటనున్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, దేవస్థాన సిబ్బంది హాజరై, వాతావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాలని కోరారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాబ్ డ్రైవ్

**సూర్య, కరీంనగర్**




స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కరీంనగర్లోని తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జి సెంటర్, మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ వారు సంయుక్తంగా బుధవారం 30-07-2025 రోజున ఉదయం 9 గంటలకు కళాశాలలోని ఆడిటో రియం నందు జాబ్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి.వరలక్ష్మి తెలియజేశారు. ఇందులో వివిధ కంపెనీలు పాల్గొంటున్నాయని ఈ జాబ్ డ్రైవ్‌కి మహిళా అభ్యర్థులు మాత్రమే పాల్గొనాలని ఈ జాబ్ డ్రైవ్‌కి వచ్చే అభ్యర్థులు వారి సర్టిఫికెట్స్, రెస్యుమేతో అటెండ్ కావాలని తెలియజేశారు. మిగతా వివరాలకు జీ.రాజశేఖర్ 9912093500కి సంప్రదించండి.

# పోలీసులను చూసి ఇసుకను రోడ్డుపై పోసి పారిపోయిన ట్రాక్టర్ డ్రైవర్

**సూర్య, హుజురాబాద్**



పోలీసులను చూసి ఇసుకను రోడ్డుపై పోసి పారిపోయిన ఘటన హుజురాబాద్ పట్టణంలో సోమవారం జరిగింది. పట్టణంలోని మామిండ్ల వాడలో గుర్తు తెలియని ఓ ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ ఇసుకను తరలిస్తుండగా పోలీసు తారసపడడంతో ఇసుకను అక్కడే రోడ్డుపై పోసి పారిపోయాడు. రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. దీంతో జేసీబీని పిలిపించి అక్కడి నుంచి ఇసుకను ట్రాక్టర్ ద్వారా తహశీల్దార్ కార్యాలయానికి తరలించినట్లు టౌన్ సీఐ కరుణాకర్ తెలిపారు. ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# శ్రీ గోదాదేవి (ఆండాలు) తిరునక్షత్ర మహోత్సవం

**సూర్య, కరీంనగర్**



వావిలాల పల్లె రామాలయంలో శ్రీ గోదాదేవి (ఆండాలు) తిరునక్షత్ర మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగినది. భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించారు. అనంతరం తీర్థప్రసాద వితరణ జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మేచినేని వనజ, రామాలయం టెంపుల్ ప్రెసిడెంట్ అశోక్ రావు, ఆలయ సెక్రటరీ బీవీ.రావు, పద్మ వెంకటేశం, అశోక్ రావు భారీగా డివిజన్ మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా VIDASTA వీడ్కోలు కార్యక్రమం

**సూర్య, తిమ్మాపూర్**




స్థానిక రామకృష్ణ కాలనీలోని వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్లో B.Tech - CSE మూడో సంవత్సరం విద్యార్థులు VIDASTA పేరుతో తమ సీనియర్లకు హృద్యంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల జనరల్ సెక్రటరీ డాక్టర్ గంగాడ శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. బీటెక్ పూర్తిచేసుకొని కళాశాలనుండి వెళ్తున్న విద్యార్థులు తమ భవిష్యత్తులో వివిధ రంగాల్లో ప్రతిభను చూపించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రటరీ డాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు వి. వినోద్, ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్. శ్రీనివాస్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. చంద్రమౌళి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, అభినందన సందేశాలతో కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.

# భువనేశ్వర్ జాతీయ కార్యశాలలో పాల్గొన్న కరీంనగర్ జిల్లా కలెక్టర్

## - పారిశుధ్ధ్య కార్మికుల రక్షణ, భద్రతపై ప్రసంగించిన పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పారిశుధ్య కార్మికుల రక్షణ, భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వం భువనేశ్వర్ లో నిర్వహించిన రెండు రోజుల జాతీయస్థాయి కార్యశాలకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఆహ్వానం అందింది. ఈ మేరకు కలెక్టర్ ఈ కార్యశాలలో పాల్గొన్నారు.పారిశుధ్యం, ప్రజారోగ్య వ్యవస్థలకు పారిశుధ్య కార్మికులు పునాదిగా నిలుస్తున్నప్పటికీ వారు అసురక్షిత పని పరిస్థితులు, పరిమిత రక్షణలు, సామాజిక అణచివేతను ఎదుర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో సంస్కరణల తక్షణ అవసరాన్ని గుర్తించిన ఒడిశా ప్రభుత్వం 26, 27 తేదీల్లో భువనేశ్వర్ లో కార్యశాల నిర్వహించింది. పారిశుధ్ధ్య పనులలో భద్రత, రక్షణ, పారిశుధ్ధ్య కార్మికుల గౌరవం పెంచేందుకు ఇతర రాష్ట్రాలు, సంస్థలు చేస్తున్న ప్రయత్నాలను ఈ కార్యశాలలో చర్చించారు. పారిశుధ్య కార్మికుల భద్రతకు కరీంనగర్ లో తీసుకుంటున్న చర్యలను భువనేశ్వర్ జాతీయ కార్యశాలలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వివరించారు. జిల్లాలో యూనిసెఫ్ సంస్థ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పారిశుధ్య కార్మికుల భద్రతా చర్యలను గురించి



తెలియజేశారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యాన్ని కాపాడడమే లక్ష్యంగా ప్రత్యేకంగా రూపొందించిన ఆరోగ్య కార్డులు అందచేశామని, తరచుగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్యానికి సంబంధించిన పూర్తి వివరాలను రికార్డు చేశామని తెలిపారు. వారికి వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ఉచితంగా మందులు అందజేస్తున్నామని అన్నారు. ముఖ్యంగా మహిళా కార్మికులకు ఈ విధానం వారి ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. స్క్రీనిం గ్ పరీక్షల్లో ప్రమాదకర వ్యాధులను ముందుగానే గుర్తించడం వల్ల చికిత్స అందించి వారిని ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చని సూచించారు. కంటి పరీక్షలు నిర్వహించడం, అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేయించడం వంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వారి ప్రధాన భద్రత కోసం కార్మికులందరికీ పిపిఈ కిట్లు, హెల్మెట్లు, గ్లౌజ్ వంటి రక్షణ కవచాలు అందించడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా ఉంటారని, ఈ విధానాన్ని కరీంనగర్లో విజయవంతంగా అమలు చేశామని వివరించారు. అదేవిధంగా ప్రమాదాల వల్ల లేదా వివిధ కారణాల వల్ల కార్మికులు మరణించిన పుడు వారి కుటుంబాలను ఆదుకునేందుకు బీమా ఉపయోగపడుతుందని, అందుచేత కరీంనగర్ జిల్లాలో ప్రతి కార్మికుడికి గ్రామ పంచాయతీ, మున్సిపల్ నిధులతో PMJJBY, PMSBY, పోస్టల్, బ్యాంకుల్లో ద్వారా, బీమా చేయించామని ఈ కార్యశాలలో వివరించారు. ఈ కార్యశాలలో పాల్గొన్న వివిధ రాష్ట్రాల ప్రతినిధులు, ఒరిస్సా రాష్ట్ర ఉన్నతాధి కారులు కరీంనగర్లో పారిశుధ్ధ్య కార్మికుల భద్రతకు తీసుకుంటున్న చర్యలపై ప్రశంసించారు. కరీం నగర్ అనుసరిస్తున్న విధానాలను అన్ని రాష్ట్రాల్లోనూ అనుసరించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల్లో పారిశుధ్య కార్మికుల కోసం చేపడు తున్న సంక్షేమ కార్యక్రమాలను గురించి కలెక్టర్ తెలుసుకున్నారు.

# రైతులపై బిజెపి ది కపట ప్రేమ

## - బిజెపి రాష్ట్ర అధ్యక్షుని మాటలు అర్థరహితం - రైతులను తప్పుదోవ పట్టించడం మానుకోండి

## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీనివాస్



**సూర్య - కథలాపూర్**

యూరియా సరఫరాలో బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రామ చంద్రరావు అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడని సోమవారం ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బిజెపి రైతులను తప్పుదోవ పట్టిస్తూ వారిపై కపట ప్రేమను చూపిస్తుందని వేములవాడ నుండి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి 9 లక్షలకు పైగా టన్నుల యూరియా కావాల్సి ఉండగా కేంద్ర ప్రభుత్వం 12లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడడం పట్ల ప్రభుత్వ విప్ స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన యూరియాను వెంటనే సరఫరా చేయాలని అన్నారు. యూరియా సరఫరాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత కేంద్ర మంత్రులను కలిసి పలుమార్లు విజ్ఞప్తి చేసిన వారు స్పందించలేదని అన్నారు. ఎప్రిల్ నెలలో 1లక్ష 70 మెట్రిక్ టన్నులు కేటాయించి కేవలం 1 లక్ష 21 వేల టన్నులు, మే నెలలో 1లక్ష 60 వేల మెట్రిక్ టన్నులకు గాను 88 వేల మెట్రిక్ టన్నులు, జూన్ నెలలో 1లక్ష 70 వేల టన్నులకు గాను 98 వేల మెట్రిక్ టన్నులు, జూలై నెలలో 1లక్ష 60 వేల మెట్రిక్ టన్నులకు గాను 1లక్ష 16 వేల మెట్రిక్ టన్నులు సరఫరా చేసి చేతులు దులుపుకుందని పేర్కొన్నారు. ఏప్రిల్ నుండి జూలై నెల వరకు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి 6 లక్షల 60 వేల మెట్రిక్ టన్నులు కేటాయించి కేవలం 4లక్షల 23 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా చేసిందని , మన రాష్ట్రానికి రావాల్సిన యూరియా కంటే 2లక్షల 37 వేల మెట్రిక్ టన్నులను తక్కువగా సరఫరా చేసిందని అన్నారు. మన రాష్ట్రానికి రావాల్సిన ఈ ఖరీఫ్ సీజన్లో కేవలం 9 లక్షల 80 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేసిందని, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాత్రం 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసిందని చెప్పడం వారి ఆవివేకమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతుల అవసరాలకు నెల ముందుగానే యూరియాను నిల్వలను సిద్ధం చేసుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేసిందని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ కు సరైనా సహాయ సహకారాలు అందించడం లేదని ధ్వజమెత్తారు. బిజెపి నాయకులు తెలంగాణపై చిత్త శుద్ధి ఉంటే కేంద్రాన్ని ఒప్పించి రాష్ట్రానికి రావాల్సిన యూరియా ను తెప్పించాలని డిమాండ్ చేశారు.

# వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలి

**- ఇంటింటా ఆరోగ్య సర్వే పూర్తి చేయాలి**

**- దోమల నివారణపై అవగాహన కల్పించాలి**

**- ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి సర్ఫరాజ్ అహ్మద్**

**సూర్య గంగాధర**



వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేసి రైతులకు అందుబాటులో ఉండాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. గంగాధరలోని పలు ఎరువుల దుకాణంలో సోమవారం తనిఖీలు నిర్వహించారు. కొనుగోళ్ల రిజిస్టర్, ఎరువుల నిలువలు పరిశీలించారు. రోజువారి అమ్మకాలు, గత సంవత్సరం ఈ సమయానికి మండలంలో జరిగిన మొత్తం అమ్మకాలు తదితర వివరాలను గురించి వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎరువులు కొనుగోలు చేస్తున్న రైతు వివరాలు, కొనుగోలు పరిమాణం, ఫోన్ నెంబర్ రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు. ఆన్లైన్లోనూ ఎరువుల అమ్మకాలు, స్టాక్ వివరాలను వెనువెంటనే పూర్తి చేయాలన్నారు. మండల వ్యవసాయ విస్తరణ అధికారులు దుకాణాల వారీగా నిఘా ఉంచాలని, నిరంతరం విస్తృత తనిఖీలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ అవసరానికి మించి ఎరువులు వాడకుండా, భూమి స్వభావం దెబ్బతినకుండా రైతులకు అవగాహన కల్పించా లని అన్నారు. గంగాధర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఓపి, ఐపి రిజిస్టర్ లను తనిఖీ చేశారు. దోమల వల్ల కలిగే వ్యాధులు, నివారణ చర్యలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి కుటుంబానికి సంబంధించి ఇంటింటి ఆరోగ్య సర్వే పూర్తి చేయాలని, గ్రామాల్లో క్యాంపులు ఏర్పాటు చేసి విస్తృతంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. గత సంవత్సరం ఏ ప్రాంతాల్లోనైతే ఎక్కువగా డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయో ఆ ప్రాంతాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అన్ని రకాల మందులను స్టాక్ ఉంచుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ అన్ని సౌకర్యాలు ఉన్నందున ఐపీలు పెంచి ఇక్కడే చికిత్స అందించాలని సూచించారు. ఆరోగ్య సిబ్బంది నిరంతరం క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రత్యేక అధికారి వెంట రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ, తహసిల్దార్ అనుపమ, ఎంపీడీవో రాము ఇతర అధికారులు ఉన్నారు.



# ప్రజావాణితో సమస్యల పరిష్కారం

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ప్రజావాణికి మొత్తం 204 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 69, హౌసింగ్ శాఖ కు 48, డీఆర్డీఓకు 28,ఎస్ డీ సీ కి 9, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 8, జిల్లా పంచాయతీ అధికారి 7, జిల్లా విద్యాధికారికి 6, సెస్, జిల్లా ఉపాధి కల్పన శాఖకు నాలుగు చొప్పున, మైన్స్, జిల్లా వైద్యాధికారి, డీసీ ఎస్ ఓ, జిల్లా సంక్షేమ అధికారి, ఎస్ డీ ఎస్ ఎల్ ఆర్, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, ఎస్పీ ఆఫీస్ కు రెండు చొప్పున, ఎక్సైజ్ శాఖ, అటవీ శాఖ, ఈఓ ఎస్ ఆర్ ఆర్ టెంపుల్ వేములవాడ, ఎస్ సీ కార్పొరేషన్, సీ పీ ఓ కు ఒకటి చొప్పున వచ్చాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో గౌడ సంఘం మాజీ అధ్యక్షుని మృతి

**సూర్య, వేములవాడ**



వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని కొనయపల్లి గ్రామానికి చెందిన గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు ఎదిరె దేవయ్య (75) గుండెపోటుతో సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. మృతుడు ఎదిరె దేవయ్య గత కొన్ని సంవత్సరాల క్రితం గౌడ సంఘం అధ్యక్షునిగా కొనసాగుతూ గౌడ కులస్తుల అభ్యున్నతి కోసం ఎనలేని సేవలందించారు. కోనాయిపల్లి గ్రామపంచాయతీ ఉన్న సందర్భంలో వార్డు సభ్యులుగా ప్రజలకు సేవలు అందించారు. దేవయ్య సేవలను గుర్తు చేసుకొని గ్రామ ప్రజలు కన్నీరు మున్నీరయ్యారు. మృతుడు దేవయ్యకు భార్య ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. దేవయ్య మరణ వార్త తెలుసుకున్న వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రో%శీ%డి రాజు, మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్ లతోపాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గౌడ సంఘం నాయకులు%ఓ% జర్నలిస్టులు, న్యాయవాదులు, వ్యాపారవేత్తలు మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. మధ్యాహ్నం జరిగిన అంత్యక్రియల్లో పెద్ద సంఖ్యలో కొనాయిపల్లి గ్రామ ప్రజలు, మృతుని బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేవయ్యకు అంతిమ వీడ్కోలు పలికారు.

# పట్టపగలు వెలుగుతున్న వీధి లైట్లు

## - పట్టించుకోని అధికారులు

**సూర్య, వీణవంక**



భవిష్యత్ తరాలకోసం విద్యుత్ ను పొదుపు చేయాలని ప్రభుత్వం చెబుతున్నప్పటికి అధికారుల తీరు అందుకు విరుద్ధంగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అందుకు ఉదాహరణనే వీణవంక మండలం వల్భాపూర్ గ్రామంలో గత కొన్ని రోజులుగా పట్టపగలే వెలుగుతున్న వీధిలైట్లు. ప్రధాన రహదారిపై ఉన్న హైమాస్ లైట్లు కొద్దీ రోజులుగా ఉదయం పూట కూడా వెలుగుతున్న అధికారులు పట్టించుకోకపోవటం అధికారుల నిర్లక్ష్యానికి ప్రతికా. నిత్యం లైట్లు వెలుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్న, ఈ విషయం జిపి అధికారుల దృష్టికి తీసుకపోయినప్పటికి అధికారులు పట్టించుకొకపోగా, వారి పర్యవేక్షణ లేకపోవటం వల్ల సిబ్బంది కూడా సరిగా పట్టించుకోవటం లేదంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. వీధి దీపాలు పగలు కూడా వెలుగుతుండటంతో ప్రజా ధనం వృధా అవుతుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పదించి తగిన చర్యలు తీసుకోని, విద్యుత్తను పొదుపు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# కవితా విశ్వంభరపై జ్ఞానపీఠం సినారె



"ఎన్ని సార్లు చెక్కితే ఒకశిల్పం
ఎన్నిసార్లు తీర్చితే ఒక చిత్రం..
కబుర్లు చెప్పకే ఓ కాలమా
ఎన్ని సార్లు చస్తే ఓ జీవితం" మనిషి సంకల్పం నుంచి తపన దానికి తగిన శ్రమ... అనంతరం దానికి ఫలితం గొప్ప అనుభూతి ఆ అనుభూతికై తపించిన వాళ్ళు ఉన్నతమైన స్థాయికి చేరుతారు. పూర్వ కరీంనగర్ జిల్లాలోని హనుమాజీపేటలో పుట్టిన సింగిరెడ్డి నారాయణరెడ్డి అనే యువకుడి 'నవ్వని పువ్వు' అనే గేయ సంపుటి అతని కవిత విశ్వంభరపై జ్ఞానపీఠంగా నిలబెట్టింది.

కొనసాగుతున్న మనిషి జీవిత గమనంలో తాను ఎదుర్కొన్న సవాళ్లను సాధించిన ఘనతలను వివరిస్తూ సినారె గారు రాసిన తొలి కవిత్వం నవ్వని పువ్వు 1953 అలా మొదలైన వారి సాహితీ యాత్ర కవితలు పద్యాలు, గేయాలు, వచనాలు, నృత్య రూపకాలు, బుర్రకథలు, నవల,గజల్లు, వ్యాసాలు,విమర్శలు, అనువాదాల రూపంలో సాహిత్యంలోని ప్రతి ప్రక్రియలో వారి ప్రత్యేకతను చాటుకున్నారు సినారె.

ఒక కాలంలో కవిత్వానికి సినారే చిరునామా అన్నంతగా వారి ముద్ర వచనంపై కొనసాగి కవితలు రాసేవారికి రాయాలన్న కుతూహలాన్ని పుట్టించాయి 'మారుటెన్నడో ఈ విషపు గుండెలు ఈ జగాన మారుటెప్పుడో 'అని పదవ తరగతిలో వారు రాసుకున్న పదాల నుండి 'వేయి తోటలు నరికిన చేయి ఊహిస్తుందా ఓ పువ్వును.. ఉర్వీతలాన్ని వణికించిన శక్తి ఒక హృదయాన్ని జయిస్తుందా'. అని విశ్వంబరులో రాసుకున్న పదాలు ఎంతో సౌమ్యంగా కనిపించే వారిలోని ఉద్వేగాన్ని అక్షర రూపంలో మనకు వారి కవిత్వం చూపిస్తుంది.

వారి కవిత్వంలో అభ్యుదయం,మాధుర్యం దేశ భక్తి ,వ్యక్తిత్వ వికాసం ,ప్రకృతి ఆరాధన, గొప్పగా ఉంటాయి. 'కళ్ళు మూసుకొని పాలను తాగే ఆటలు చెల్లవుసుమా పూటకు రంగులు మార్చే ఊసరవెల్లుల పప్పులు ఉడకవు సుమా! ' అని మాటలు తప్పే నాయకులను హెచ్చరించినా 'సకల మతాలను కలుపుకునే సాగరాత్మ గల చరిత్ర మనది శరణు వేడుతే శత్రువునైనా క్షమిఒచి విడిచే సంస్కృతి మనది' లాంటి సన్నీతమైన పదాలతో దేశభక్తిని ప్రకటిస్తారు. 'కుదురుగా కూర్చున్నప్పుడు లేవాలనిపించదు ఆలోచన వైపు అధ్యయనం పైన అంతరంగం ప్రవహిస్తూ ఉంటుంది' అని రాసుకున్న తన కవిత పంతులు నిజం చేసిన మహాకవి సినారె.

అన్ని ప్రక్రియల్లో ఘనమైన ప్రాముఖ్యతను నిరూపించుకున్న వారి 86 ఏళ్ల సుదీర్ఘ జీవన ప్రస్థానంలో 86 పైగా వచనలు రచనలు చేసి ఏడాదికు ఆవిష్కరణ చేశారు అందులో నవల, దీర్ఘ కవితలు, నాటికలు, పాటలు, 50 కి పైగా కవితా సంపుటాలు 16 ఏ సంపుటాలు రాసి అనిర్వచనీయమైన వారి భావసంపత్తిని వారి ఆలోచనమృతాన్ని సమకాలిన సామాజిక జీవన విషయాన్ని ప్రపంచానికి తెలిపారు వారు లేని సాహితీ చర్చ లేదు ఇప్పటివరకు అంటే అతిశయోక్తి కాదన్నంత వారు కీర్తి గడించారు.

నేను పుట్టక ముందే నెత్తి మీద నీలి తర కాళ్ళ కింద ధూళిపొర అంటూ వారి కణం నుంచి జాలువారిన 'విశ్వంభర లోని పదాలు తెలుగువారికి రెండవ జ్ఞానపీఠాన్ని అందిస్తే ,వారు రాసిన 'మంటలు మానవుడు" కేంద్ర సాహిత్యకాడమీ అవార్డు వరించింది సికింద్రాబాద్ ఆర్ట్స్ సైన్స్ కాలేజీలో అధ్యాపకుడిగా మొదలైన జీవన ప్రస్థానం తెలుగు విశ్వావిద్యాలయం ఉపాధ్యాక్షుడి వరకు కొనసాగింది ఎన్నో పురస్కారాలు స్వీకరించిన వారు పద్మశ్రీ, పద్మభూషణ్ లాంటి ఉన్నత పురస్కారాలు అందుకొని సినారే మావాడు అని పండితులు, పామరులు, సామాన్యులు కూడా సొంతం చేసుకున్న వ్యక్తిగా చారుతార్థుదయ్యాడు సినారె.

"నేను కాలం వెంట నడుస్తాను" అని ప్రకటించుకుని తాను నడిచిన కాలంలో తానే నాయకున్ని అని నిరూపించుకున్న కవితా విశ్వంభరుడికి అక్షరాంజలి ప్రకటిస్తూ... వారి స్వగ్రామం హనుమాజిపేటలోని వారి స్మృతి ప్రదేశాన్ని భావితరాల వరకు చిరస్థాయిగా వెలుగొందాలంటే బడి పిల్లలు సందర్శించే ప్రాంతంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలి మనవి చేస్తూ వారికి వినమ్ర ప్రణామాలు .

**కొత్త అనిల్ కుమార్**

**- అధ్యక్షులు, తెలంగాణ రచయితల సంఘం**

**(సూర్య దిన పత్రికకు ప్రత్యేకం)**

# కాంగ్రెస్, టీఆర్ఎస్‌లకు ఓట్లడిగే హక్కులేదు

## - ప్రజలు బీజేపీ వైపే ఉన్నారు. - బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి

**సూర్య తిమ్మాపూర్**

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీ లకు ఓట్లడిగే హక్కులేదని బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా మండలంలోని ముఖ్యనాయకులతో మహాత్మానగర్ లో మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రెండు పర్యాయాలుగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తిమ్మాపూర్ మండలం నుండి అత్యధిక ఓట్లతో ప్రజలు బండి సంజయ్ కు భారీ మెజారిటీ అందించారని గుర్తుచేశారు. కేంద్రం నుండి వస్తున్న నిధులతో మండలంలోని ప్రతీ గ్రామం లో సిసి రోడ్లు, హైమాస్ట్ లైట్లు, బోర్లు మంజూరు చేశారని తెలిపారు.గతంలో టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ ద్వారా గెలిచిన జడ్పిటీసి,ఎంపీటీసి, సర్పంచ్ లు పరిపాలన పరంగా ప్రజలకు తీవ్ర, కష్ట, నష్టాలను కలిగించిందని ఆరోపించారు. గ్రామాల్లో



అభివృద్ధి కుంటుపడిందని అన్నారు.ఏళ్లతరబడి పెన్షన్ ల కోసం లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.అమలుగాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు.త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీఆర్ఎస్, కాంగ్రెస్ పరిపాలన వైపల్యాలను, మోసాలను గడప గడప కు ప్రచారం చేయాలని అన్నారు.పార్టీ సర్వే ప్రకారం అభ్యర్థులకు టికెట్ లు కేటాయించబడతాయని పేర్కొన్నారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి పనిచేయాలని తెలిపారు. ప్రతీ గ్రామం లో బూత్ కమిటీ ని పటిష్టం చేయాలని కోరారు.జడ్పిటీసి తో పాటుగా ఎంపిపిని గెలిచే విదంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని సూచించారు. ఎన్నికలెప్పుడొచ్చినా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రజలు బీజేపీ వైపే చూస్తున్నారని అన్నారు. మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మండల ఇంచార్జి నరహరి లక్ష్మారెడ్డి,మాజీ జడ్పటీసి ఎడ్ల జోగిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు రాజు యాదవ్,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్,బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,బండి సాగర్,ఓబీసే మోర్చా అధ్యక్షులు దుర్సెట్టి రమేష్, జిల్లా ఈసీ మెంబర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,పడాల శ్రీనివాస్, బుర్ర శ్రీనివాస్,కానుగంటి మధుకర్ రెడ్డి,వేల్పుల ఓదయ్య, కామెర వెంకటేష్, గొల్ల గణేష్,ఎడ్ల భూంరెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులపై పోలీసులకు ఫిర్యాదు

**సూర్య,హుజూరాబాద్**

హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఆయన సతీమణి శాలినీ రెడ్డిపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని హుజూరాబాద్ బీఆర్ఎస్ నాయకులు హుజూరాబాద్ టౌన్ సీఐ కరుణాకర్ కు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సోషల్మీడియాలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు రఘుపాల్ రెడ్డి, జీడి దేవెందర్, మేడిపల్లి రవీందర్ , అన్నం ప్రవీణ్, సాంబమూర్తి, హమారా తెలంగాణ ఫేస్ బుక్ పేజీ తోపాటు మరికొంత మంది నాయకులు హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, ఆయన సతీమణిపై అసభ్యకర పోస్టులతో వారి పరువుకు నష్టం కలిగిస్తున్నారని అన్నారు. ఇటువంటి చర్యలు శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నాయని అన్నారు. కౌశిక్ రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోలేక, వ్యక్తిగత జీవితంపై దాడి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు బండ



శ్రీనివాస్, గందె శ్రీనివాస్, తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, సత్యనారాయణరావు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఎల్ఐసి యూనియన్ నాయకులకకు తక్కల్లపల్లి సన్మానం

**సూర్య జమ్మికుంట**

ఇటీవల నూతనంగా ఎన్నుకోబ డిన ఎల్ ఐ సీ ఏజెంట్ల లియాఫీ అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన లియాఫీ హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులు మొకిరాల సంపత్ రావు,ఉపాధ్యక్షులు మునిగాల సమ్మారావు, కోశాధికారి గంటా సంపత్ కార్యవర్గ సభ్యులు అందరినీ శాలువాతో సన్మానించి,అభినందనలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో జమ్మికుంట సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ పలువురు ఎల్ఐసి ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు

## కాంపోజిట్ సైన్స్ ల్యాబ్, ఇన్వెస్టిట్యూషన్ వేడుక

**సూర్య-గోదావరిఖని**

ఇక్కడి ఎన్టీపీసీ లోని శ్రీ చైతన్య హైస్కూల్‌లో సోమవారం కాంపోజిట్ సైన్స్ ల్యాబ్ ప్రారంభోత్సవ, ఇన్వెస్టిట్యూషన్ వేడుక ఘనంగా జరిగింది.



ఇన్వెస్టిట్యూషన్ వేడుక విద్యార్థుల విధులు, బాధ్యతలతో కూడిన కొత్త క్యాబినెట్‌కు నాంది పలికింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇక్కడి రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంతా పాల్గొన్నారు. కొత్త కాంపోజిట్ సైన్స్ ల్యాబ్‌పై శ్రీ చైతన్య హైస్కూల్‌ను ఆయన అభినందించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ భావనల అవగాహనను మెరుగుపరుస్తుందని, విమర్శనాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుందని, శాస్త్రీయ వైఖరిని ప్రోత్సహిస్తుందని చెప్పుకొచ్చారు. చిన్నప్పటి నుంచి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. స్కూల్ కౌన్సిల్ సభ్యులలో కర్తవ్యం, గౌరవ భావాన్ని పెంపొందించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరిస్తూ విద్యార్థులను అభినందించారు. శ్రీ చైతన్య హైస్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ డీజీఎం ప్రవీణ్.కె.చౌదరి, సిఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ ఎస్.ఎ.రాజు, ఇతర అధికారులు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ వారు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలి

**సూర్య - కథలాపూర్**

కోరుట్ల – వేములవాడ రహదారి నుండి మోడల్ స్కూల్ వరకు మంజూరైన రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని బిజెపి మండల పార్టీ



నాయకులు ఎంపిడిఓ కు వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలో సోమవారం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు మల్యాల మారుతి వినతి పత్రం అందించిన ఆనంతరం విలేకరులతో మాట్లాడారు. మోడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల,కస్తూర్బా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు వర్ష కాలంలో వర్షం పడ్డప్పుడల్ల ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా పనులను ప్రారంభించాక కాంట్రాక్టర్ అలసత్వం ప్రదర్శిస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నట్టు తెలిపారు.పనులను వెంటనే ప్రారంభించాకపోతేబిజెపి పార్టీ ఆద్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గడ్డం జీవన్ రెడ్డి, ధర్మపురి జలందర్, గాంధారి శ్రీనివాస్, కాషోజీ ప్రతాప్ ,కల్లెడ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## మురికి కాలువ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి

**సూర్య - కథలాపూర్**

ప్రభుత్వ దవాఖాన నుండి మోడల్ స్కూల్ వెళ్లే దారిలో మురికి కాలువ నిర్మాణ పనులను మొదలుపెట్టినట్లు సోమవారం పి ఆర్ ఎ ఇ జగదీశ్వర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ దవాఖాన నుండి మోడల్ స్కూల్ వరకు మురికి కాలువ,కోరుట్ల – వేములవాడ రహదారి నుండి మోడల్ స్కూల్, ప్రభుత్వ కళాశాల, కస్తూర్బా పాఠశాలల వరకు రూ ఒక కోటి 30 లక్షల నిధులు మంజూరు చేసిందని, అందులో బాగంగా మురికి కాలువ నిర్మాణ పనులను ప్రారంభించామని తెలిపారు. వర్షాల కారణంగా పనులు కొంచెం ఆలస్యం అయ్యిందని, మురికి కాలువ నిర్మాణ పనులు కాగానే రోడ్డు నిర్మాణ పనులను మొదలు పెడతామని పేర్కొన్నారు.

# పాడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## - మాజీ మంత్రి టీ జీవన్ రెడ్డి



**సూర్య, సారంగాపూర్**

వ్యవసాయ అనుబంధ రంగాక ఎదుగుతున్న పాడి పరిశ్రమ రైతులను తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి. జీవన్ రెడ్డి అన్నారు. సారంగాపూర్ మండలం లోని కోనా పూర్ గ్రామం ఆకుల రాజు రెడ్డికి చెందిన పాడి పరిశ్రమను పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ పాడి పరిశ్రమ రైతులకు ఐదు రూపాయలు ప్రోత్సాహం అందించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లెటర్ రాసినట్లు వివరించారు. గతంలో లీటర్ పాలకు 46 రూపాయలు ప్రస్తుతం లీటర్ పాలకు 35 రూపాయలకు పడిపోయిందనీ అన్నారు. కానీ పాడి పరిశ్రమకు ఇప్పుడు రెట్టింపు వ్యయము అవుతున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి పాలను ప్యాకెట్ల రూపంలో నాణ్యత ప్రమాణాలు పాటించండి దిగుమతి చేసుకోవడంతో తెలంగాణ రాష్ట్రంలో పాడి పరిశ్రమ రైతులకు లీటర్ పాల రేటు పడిపోయినట్లు వివరించారు. ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకుంటున్న పాలను తెలంగాణ సరిహద్దు ప్రాంతాలలో పాల నాణ్యత పరీక్షలు నిర్వహించిన తర్వాతనే రాష్ట్రంలోకి అనుమతించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. వ్యవసాయ రంగంలో సన్నత్ వరి ధాన్యానికి రైతులకు ఏ విధంగా అయితే బోనసిస్తున్నారు అదేవిధంగా పాడి రైతులకు లీటర్కు ఐదు రూపాయల చొప్పున ప్రోత్సాహం అందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండ్ర రాంచంద్ర రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఆకుల రాజిరెడ్డి ,కొక్కు గంగారాం , కలగిరి సత్యనారాయణ రెడ్డి , కట్ట ఆదర్శ్ , చేకూటి శేఖర్ యాదవ్ , చేకూటి మోహన్, కర్నే అంజి రెడ్డి , కట్ట రాఖీ కొక్కు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలి

### - ఎంఈఓ మోహన్



**సూర్య,చొప్పదండి**

చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలను మండల విద్యాధికారి పి మోహన్ శుక్రవారం సందర్శించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం ఉదయం బాలికల గురు కులాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వంట గదిని క్షుణ్ణంగా పరిశీలించారు. కూరగాయలు, నిత్యా వసర సరుకులు పరిశీలించారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థు లతో మాట్లాడారు. గురుకులంలో అందిస్తున్న భోజన వసతులను రుచి కరమైన వంటలను విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ విద్యార్థులకు తప్పకుండా పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. పౌష్టికాహారాన్ని తీసుకుంటేనే అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావని తెలిపారు. ప్రతి విద్యార్థి విద్యపై శ్రద్ధ వహించాలని కోరారు. సిక్ రూమును సందర్శించి వారితో మాట్లాడారు మెడిసిన్ అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. విద్యార్థుల సమాధానంతో తృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ ఈడిని కలిసిన సీపెట్ ప్రతినిధి ధర్మరాజు



**సూర్య-గోదావరిఖని:**

సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ (సీపెట్) ప్రతినిధి సోమవారం ఇక్కడి ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత ను కలిశారు. ఈ సందర్భంగా ధర్మరాజు ఎన్టీపీసీ ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామాల నిరుద్యోగ యువత ప్రయోజనం కోసం సీపెట్ అందించే శిక్షణ-కమ్-ప్లేస్మెంట్ అవకాశాన్ని వివరించారు. మెషిన్ ఆపరేటర్లు, ప్లాస్టిక్ మోల్డింగ్ ప్రొఫెష నల్స్ గా అర్హులైన వారికి వంద శాతం ప్లేస్మెంట్ హామీ ఇస్తూ స్థానిక యువతను సమీకరించేందుకు కృషి చేయాలని ఈడి ధర్మరాజుకు సూచించారు. అర్హులైన అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఆసక్తి గల అభ్యర్థులు ధర్మరాజును 94412 47207 నంబర్లో సంప్రదించాలని, స్థానిక యువతకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు.


## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కాలేయ వ్యాధి అవగాహన కార్యక్రమం

### - మనిషికి ఆహారమే ఔషధాలు కావాలి కానీ ఔషధాలు ఆహారం కాకూడదు

### - క్లబ్ డైరెక్టర్, ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య యాదవ్

**సూర్య, సెంటినరీ కాలనీ**

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కాలేయ వ్యాధి అవగాహన కార్యక్రమం సెంటినరీ కాలనీ లో ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం లయన్స్ క్లబ్ డైరెక్టర్, ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య యాదవ్ మాట్లాడుతూ వైరల్ హెపటైటిస్ ప్రభావం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి మరియు దాని బారిన పడకుండా ఉండడానికి తీసుకో వాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు తెలియజేయుటకు ప్రతి సంవత్సరం ప్రపంచ హెపటైటిస్ దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. ఇది కాలేయ వ్యాధి అనేది వాపుకు కారణమవుతుందని, ఇది తీవ్రమైన కాలేయ సంబం ధిత వ్యాధులు మరియు కాలేయ క్యాన్సర్కు దారితీస్తుందన్నారు. హెపటైటిస్ ఇన్ఫెక్షన్లు తేలికపాటి అనారోగ్యాన్ని కలిగిస్తాయి కొన్నిసార్లు గుర్తించడానికి వీలు కాదు, కొన్నిసార్లు, ఇది తీవ్రమైన కాలేయ వ్యాధిని పెంచుతుందన్నారు. ప్రాణాంతకం కావచ్చు, దీనికి కాలేయ మార్పిడి అవసరం అయ్యే పరిస్థితికి దారితీస్తుందన్నారు. ప్రస్తుత సమాజంలో హెపటైటిస్ సంబంధిత అనారోగ్యంతో ప్రతి 30 సెకన్లకు ఒక వ్యక్తి మరణిస్తున్నందున, ప్రాణాలను కాపాడటానికి, ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడానికి మెరుగైన నివారణ, రోగ నిర్ధారణ మరియు చికిత్సపై తీసుకొనే నివారణ చర్యలను వేగవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా వ్యాధికి గురైన వారు తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్త ఏమిటంటే, ఆహారం అలవాట్లు, వారి ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందనే దాని గురించి తెలుసుకోవడం మరియు మీ జీవనశైలిలో సాధించగల చిన్న చిన్న మార్పులు చేసుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలని, అలాగే మనిషికి ఆహారమే ఔషధాలు కావాలి కానీ ఔషధాలు ఆహారం కాకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ క్లబ్ ప్రెసిడెంట్ మెట్టుబ్రి శ్రీనివాస్, క్లబ్ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి,సభ్యులు శ్రీనివాస చారి, తదితరులు పాల్గొన్నారు.






## బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

### - బిజెపి కాంగ్రెస్ బి.ఎస్.పి పార్టీల నుండి నాయకులు బిఆర్ఎస్ లోకి

**సూర్య, కొడిమ్యాల**

మండలంలోని వివిధ గ్రామాల నుంచి బిజెపి కాంగ్రెస్ బి.ఎస్.పి పార్టీల నుండి నాయకులు సింగి రెడ్డి తిరుపతిరెడ్డి, బల్లం మల్లేష్ యాదవ్,సురుగు శ్రీనివాస్, రవీందర్,రాజేశం, మహేష్, మల్లేశ్వరి,మాజీ సర్పంచులు మాజీ డైరెక్టర్ తో పాటు మూడు వందల మంది నాయకులు సోమవారం మండల కేంద్రంలో కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో బి ఆర్ఎస్ పార్టీలోకి చేరారు వారికి మాజీ ఎంపీ వినోద్ కుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని అన్నారు రైతులకు రైతు బంధు రైతు బీమా ఆడబిడ్డ పెళ్లిళ్లకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ అనేక పథకాలు ప్రవేశపెట్టామని అన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు వివిధ కులాలు సంతోషంగా ఉన్నాయని అన్నారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక ఇబ్బంది పడుతున్నారని విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు దావ వసంత, మాజీ జెడ్పిటిసి పునుగోటి ప్రశాంతి, సర్పంచుల ఫోరం తాజా మాజీ అధ్యక్షులు పునుగటి కృష్ణారావు,బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ తో పాటు తిరు మలాపూర్ సింగిల్ విండో చైర్మన్ పోలు రాజేందర్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తూరు స్వామి,అనుబంధ సంఘాల అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోరండ్ల నరేందర్ రెడ్డి, అంకం రాజేశం, లాగల రాజేశం , లింగాగౌడ్, రాజ్ పాల్ ,రాజేందర్, సోషల్ మీడియా కన్వీనర్ మొగిలిపాలెం రమేష్, రాచకొండ చంద్రమోహన్, సల్మాన్, రుద్ర శరత్ పార్లపల్లి ప్రభుదాస్ బండపల్లి అంజన్ కుమార్, చల్ల లక్ష్మణ్, మహిళ నాయకురాలు గాదె స్రవంతి, ఆకునూరు మల్లయ్య, తాజా మాజీ సర్పంచులు అన్ని గ్రామాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రావణ సోమవారం రాజన్నకు ప్రత్యేక పూజలు

### - ఈవో రాధ భాయి

**సూర్య, వేములవాడ**

శ్రావణ సోమవారం శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి వేములవాడ రాజన్న ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఈవో రాధ భాయి తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం గం. 5:30 నుంచి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,సాయంత్రం గం. 6:05 గంటల నుండి ఆలయ కళ్యాణమండపంలో మహాలింగార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు వెల్లడించారు. శ్రావణ మాసం భక్తులు స్వామివారి కృపకు పాత్రులవ్వాలని ఆలయ అధికారులు కోరారు. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

## జిల్లా బీడీ వర్కర్స్ యూనియన్ సిఐటియు నూతన కమిటీ ఎన్నిక

**సూర్య, సిరిసిల్ల టౌన్**

తెలంగాణ బీడీ,సిగార్ వర్కర్స్ యూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా 3వ మహాసభలు సిరిసిల్ల పట్టణంలో చేనేత వస్త్ర వ్యాపార సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు.మహాసభ సందర్భంగా రాష్ట్ర నాయకత్వం సమక్షంలో 21 మందితో నూతన కమిటీని నియమించడం జరిగింది. ఈ కమిటీలు బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు ముశం రమేష్,అధ్యక్షులు శ్రీరాముల రమేష్ చంద్ర,ప్రధాన కార్యదర్శి సూరం పద్మ,కోశాధికారిగా జిందం కమలాకర్,ఉపాధ్యక్షు లు దాసరి రూప,కావేటి సత్యం,లక్ష్మణ్ లు, కార్యదర్శులుగా బెజుగం సురేష్,బోనాల లక్ష్మి,కీసరి పుష్పల,కమిటీ సభ్యులుగా మాడుగుల మల్లయ్య, గట్ల సప్న,లింగంపల్లి జ్యోతి,గురజాల మమత, సులోచన,వాణి,మానస తదితరులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ నూతన కమిటీగా ఎన్నికైన వారికి అభినందనలు తెలియజేస్తూ రాబోయే కాలంలో జిల్లాలో బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని అన్నారు.ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా బీడీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని,బీడీ కంపెనీ యజమానుల శ్రమదోపిడిపై నూతన కమిటీ పనిచేస్తుందని అన్నారు.కార్మికులందరూ కంపెనీ యజమాలకు, టేకేదారులకు భయపడకుండా ఐక్యంగా ఉండాలని కోరారు.

## ఫ్రీ హెల్త్ క్యాంప్ను సద్వినియోగం చేసుకోవాలి

### - మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య, సెంటినరీ కాలనీ**

టైమ్ న్యూరో కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ విక్రాంత్ సింగ్ ఎండీ స్వయంగా ఆగస్టు 03న కరీంనగర్లో నిర్వహించే ఫ్రీ హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ కోరారు. నరాల బలహీనతతో బాధపడేవారికి ఈ క్యాంపు ద్వారా లైఫ్లాంగ్హెల్త్ కార్డు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. హెల్త్ కార్డు ద్వారా వచ్చే వారికి ఫీజులో రాయితీతో పాటు డాక్టర్ స్వయంగా వైద్యసేవలు అందిస్తారని, అలాగే వైద్యపరీక్షలు, మందుల్లో రాయితీ ఉంటుందన్నారు. డాక్టర్ విక్రాంత్ సింగ్ తాత మహవీర్ సింగ్ ముత్తారం మండలం పారుపల్లి లో ఉపాధ్యాయుడిగా పని చేశారని, ఈక్రమంలో ఈ ప్రాంతం ఉన్న మమకారంతో ఈ హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు ఈ హెల్త్ క్యాంపులో పాల్గొని ఉచితంగా పరీక్షలతో పాటు మందులు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## భక్తిశ్రద్ధలతో ఆండాలు తిరునక్షత్ర వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

శ్రావణమాసంలో వచ్చే గోదాదేవి అమ్మవారి జన్మదినం సందర్భంగా నిర్వహించే ఆండాలు తిరునక్షత్ర వేడుకలు సోమవారం హుజురాబాద్ పట్టణంలోని వైష్ణవ దేవాలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆండాలు తిరునక్షత్రం సందర్భంగా మహిళలు తమ ఇంటిని చక్కగా శు భ్రపరచుకొని ఆండాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక నైవేద్యాలను సమర్పించారు. సాయంత్రం ముత్తైదువులైన మహిళలు తమ బంధువులు, కుటుంబ సభ్యుల, స్నేహితుల ఇండ్లకు వెళ్లి పసుపు కుంకుమలను, పండ్లు ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకున్నారు. ఆండాలు తిరునక్షత్ర వేడుకల సందర్భంగా హుజురాబాద్ ఆంజనేయస్వామి, సంతోషి మాత, రామాలయం, కేసి క్యాంపు, వెంకటేశ్వర స్వామి దేవాలయంలలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పాఠశాల విద్యాశాఖలో కీలక పోస్టులు భర్తీ చేయాలి

## - టి ఆర్ టి ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ముక్కెర శేఖర్

**సూర్య,రాయికల్**

పాఠశాల విద్యాశాఖలో కీలక పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలనీ టి ఆర్ టి ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ముక్కెర శేఖర్ అన్నారు. పాత్రికేల్లతో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దాదాపు 11 సంవత్స రాలు గడుస్తున్నప్పటికీ, పాఠశాల విద్యాశాఖలోని కీలక పోస్టులైన మండల విద్యాధికారులు, ఉపవిద్యాధికారులు,జిల్లా విద్యాధికారులు, డైట్ లెక్చరర్స్, బి.ఎడ్ కాలేజీ లెక్చరర్స్,ఐఎఎస్ఇ, ఎస్సీఈఆర్టీ ప్రొఫెసర్ మొదలగు కీలక పోస్టులు భర్తీ చేయకపోవడం వలన విద్యా శిక్షణ,పర్యవే క్షణ అస్తవ్యస్తంగా మారిందనీ అన్నారు. ఉపాధ్యాయ శిక్షణ సంస్థలైన డైట్ కాలేజీలు బి.ఎడ్ కాలేజీలు, ఐఎఎస్ఈ,ఎస్సీఈఆర్టీ లలో దాదాపుగా 90 శాతం రెగ్యులర్ లెక్చరర్ మరియు ప్రొఫెసర్ పోస్టులు గత 15 సంవత్సరాలుగా ఖాళీగా ఉండి చాత్రోపాధ్యాయులకు,ఇన్ సర్వీస్ టీచర్లకు నాణ్యమైన శిక్షణ అందడం లేదనీ,ఇట్టి శిక్షణా సంస్థలలో కాంట్రాక్టు పద్ధతి, డిప్యూటేషన్ పద్ధతిన సిబ్బందిని నియమించడంతో విద్యా ప్రమాణాలు కుంటు పడుతున్నాయనీ ఆయన అన్నారు. పర్యవేక్షణాధికారులైన మండల విద్యాధికారులు,ఉప విద్యాధికారులు,జిల్లా విద్యాధికారుల పోస్టులు చాలావరకు ఇన్చార్జులు, అదనపు బాధ్యతలు కలిగిన వారు ఉండడం వల్ల పర్యవేక్షణ సంపూర్ణంగా జరగక విద్యావ్యవస్థ గాడి తప్పుతున్నదన్నారు. విద్యాశాఖలో పై పోస్టులను 70% అర్హత కలిగిన స్కూల్ అసిస్టెంట్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయ లకు ప్రమోషన్లు కల్పించి 30% రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేయాల్సి ఉన్నదనీ,విద్యా శాఖలో వేల మంది ఉపాధ్యాయులు ఎం.ఎడ్ ,పిహెచ్డి, స్లేట్,నెట్ పరీక్షలు ఉత్తీర్ణులై ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న కూడా ఇట్టి విషయమై గత



ప్రభుత్వం చొరవ చూపలేదనీ, ఏకీకృత రూల్స్ ఏర్పాటు చేయలేదనీ,కనీసం విద్యాశాఖ పై ఉన్నతాధికారులతో యూనియన్ నాయకులతో సమీక్ష సమావేశాలు కూడా నిర్వహించలేదన్నారు.ఇట్టి తరుణంలో ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ నిబంధనలు ఏర్పాటు చేసి విద్యాశాఖ అనే బహుళ అంతస్తుల భవనానికి పిల్లర్స్ లాంటి విద్యాశాఖ అనే వృక్షానికి బలమైన వేళ్లలాంటి శిక్షణాధికారులు, పర్యవేక్షణాధికారుల. పోస్టులను సత్వరమే ప్రమోషన్ల ద్వారా,రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేసి విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని,బడుగు బలహీన వర్గాల పిల్లలందరికీ విద్యా ఫలాలు సంపూర్ణంగా అందేలా చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

### ఏరియా లెవెల్ త్రైపాక్షిక రక్షణ చర్యల పై సమీక్ష సమావేశం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో వచ్చే నెల 7వ తేదీన నిర్వహించబోయే రక్షణ త్రైపాక్షిక సమావేశం పై ఏరియాలో చేపట్టిన రక్షణ పరమైన చర్యలపైన ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య జీఎం కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఏరియా అధికారుల,యూనియన్ ప్రతినిధులతో ముందస్తు సమీక్షా సమావేశమును నిర్వహించారు. ఈ సమావేశంలో ఏరియాలో చేపట్టిన రక్షణ చర్యలను ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించగా రక్షణపై యూనియన్ ప్రతినిధుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించి అన్ని గనులు మరియు ఉపరితల గనులకు సంబంధించిన వివరాలను పూర్తి స్థాయిలో సిద్ధం చేసుకోవాలని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్జీ రీజియన్ రక్షణ జనరల్ మేనేజర్ ఎస్.మధుసూదన్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ పెద్ది నర్సింహులు, వకీల్ పల్లి గని ఏజెంట్ ఏ.నెహ్రూ, అఫిషియేటింగ్ ఎస్ఓటు జీఎం ఎస్.సంతోష్ కుమార్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, ఐఈడీ డిజిఎం మురళీకృష్ణ, ఏరియాలోని అన్ని గనుల మరియు విభాగాల అధికారులు వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వనమహోత్సవం

**సూర్య, సిరిసిల్ల టౌన్**



వన మహోత్సవంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాల సిరిసిల్లలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి వై.శ్రీనివాస్ పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ పర్యావరణాన్ని పరిరక్షించుకొని మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలం టే ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయ రఘునందన్,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

### ఓపెన్ స్కూల్ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లాలో ఓపెన్ స్కూల్ కు సంబంధించిన అడ్మిషన్లకు సంబంధించిన రాష్ట్ర స్థాయి పోస్టర్ను జిల్లా విద్యాధికారి రాము సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న చదువు మానేసిన విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి గానీ లేకుంటే ఇంటర్మీడియట్ లో గాని పాస్ అవ్వడానికి ఇదొక మంచి అవకాశం అని వారిని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఓపెన్ టెన్త్ ఇంటర్ కి సంబంధించిన అడ్మిషన్లు ఆగస్టు 28వ తేదీ వరకు అవకాశం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ సూర్య ప్రకాష్, ఎస్ఓ సత్యనారాయణ, ఓల్డ్ హైస్కూల్ కోఆర్డినేటర్ బి శ్రీనివాస్ పాల్గొన్నారు

### వుషు లీగ్ లో కందుకూరి లహరికి బంగారు పతకం

**సూర్య, సిరిసిల్ల టౌన్**




ఖేలో ఇండియా సిటీ వుషు ఉమెన్స్ లీగ్ 2025 పోటీలో రాజన్న సిరిసిల్ల జిల్లాకి చెందిన కందుకూరి లాహరి బంగారు పథకాన్ని సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. సంగారెడ్డిలో జరిగిన ఖేలో ఇండియా సిటీ వుషు ఉమెన్స్ లీగ్ 2025 పోటీలో లారీ బంగారు పతకాన్ని సాధించడంపై కోచ్ మొహమ్మద్ జావీద్ ఖాన్ అభినందించారు.వారు మాట్లాడుతూ లాహరి ఎంతో ప్రతిభావంతమైన క్రీడాకారిణి అని ఈ విజయం ఆమె భవిష్యత్తుకు బంగారు బాట మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నానని తెలిపారు.ఈ సందర్భంగా లహరిని పలువురు అభినందించారు.

### ఆర్థిక సహాయం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలో గల గోకుల్ నగర్ లో పేద కుటుంబానికి చెందిన ఉమ్మాళ్ళ ఓదెలు అనారోగ్యంతో ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి రంగు సత్యనారాయణ గౌడ్ పరామర్శించి వారి కుటుంబానికి 25 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరుకుల ఖర్చుల కొరకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ సయ్యద్ ఇక్బాల్, కమాన్ పూర్ మండల ఎక్స్ కో-ఆప్షన్ మెంబర్ మహమ్మద్ ముస్తాక్, యువజన కాంగ్రెస్ నాయకులు యూసుఫ్ లాల్లు, మల్యాల మహేష్, నరిగే మల్లేష్, కోరే బీరయ్య, తుండ్ల రాజయ్య, ఉమ్మల్ల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

### జూడో గోల్డ్ మెడలిస్ట్ గాజుల సహస్రను సన్మానించిన మాజీ మేయర్ సునీల్ రావు

**- ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ భవిష్యత్‌కు మద్దతుగా హామీ**

**సూర్య, కరీంనగర్**



అండర్-17 దక్షిణ భారత జూడో చాంపియన్‌షిప్‌లో గోల్డ్ మెడల్ సాధించిన యువ అథ్లెట్ గాజుల సహస్రను మాజీ మేయర్, బీజేపీ నాయకుడు వై. సునీల్ రావు ఘనంగా సన్మానించారు. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్‌కు చెందిన ఈ యువ అథ్లెట్ ఘనత సాధించడం గర్వకారణమని పేర్కొంటూ, రాష్ట్రం, దేశ స్థాయిలో ఆమె మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గాజుల సహస్ర భవిష్యత్ క్రీడా ప్రస్థానానికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తామని హామీ ఇస్తూ, ఆమెకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. యువతలో క్రీడాపట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఇలాంటి ప్రతిభావంతుల ప్రోత్సాహం ఎంతో అవసరమని ఆయన అన్నారు.

### పాఠశాల సముదాయ సమావేశం ను సమీక్షించిన జిల్లా సెక్టోరియల్ అధికారి

**సూర్య, కోరుట్ల టౌన్..**



కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో జరుగుతున్న పాఠశాల మండల స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశంను సోమవారం జిల్లా సెక్టోరియల్ అధికారి కొక్కుల రాజేశ్ సమీక్షించారు.ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి మాట్లాడుతూ పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉండాలని,మధ్యాహ్న భోజనం రుచికరంగా,మెనూ ప్రకారం ఉండాలన్నారు.ప్రతి పాఠశాలలో టైం టేబుల్ లో లైబ్రరీ పిరియడ్ ను కేటాయించాలని,ప్రతి విద్యార్థి లైబ్రరీలోని పుస్తకాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. FLN బేస్లైన్ పరీక్ష ఫలితాలపై ప్రతి పాఠశాలలో జరిగిన విద్యార్థుల ప్రగతిపై సమీక్షించి విద్య ప్రవేశ్ లో భాగంగా 1వ తరగతిలోని విద్యార్థుల సామర్థ్యాలను గూర్చి చర్చించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశం,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హెచ్ కృష్ణ మోహన్ రావు,రిసోర్స్ పర్సన్ అంది శివప్రసాద్,గంగుల రణధీర్,అంకం దామోదర్,సి.ఆర్.పి పి.గంగాధర్ రావు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

**సూర్య, కోరుట్ల రూరల్**



మండలం అయిలాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి ఎస్ డి ఎస్ నిధులు మంజూరు కాగా అందుకు సంబంధించిన పనులను ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు అనంతరం పోచమ్మ సంఘుల సభ్యులు జువ్వాడి నర్సింగరావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అంబేద్కర్ సంఘ మహిళలు కలిసి నిధులు మంజూరు చేయాలని కోరుతూ సానుకూలంగా స్పందించిన జువ్వాడి నర్సింగరావు నిధుల మంజూరు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పైడిమడుగు గ్రామ ప్రభుత్వ పాఠశాలకు ఎస్ డి ఎఫ్ నిధుల మంజూరు కాగా అందుకు సంబంధించిన పాఠశాల అదనపు గది పనులను ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ అయిలాపూర్ పైడిమడుగు గ్రామ ప్రభుత్వ పాఠశాలకు కలిపి 29 లక్షల నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### క్లబ్ అక్రమ రిజిస్ట్రేషన్లను నిలిపివేయాలి..

**- సబ్ రిజిస్టర్ కు వారసుల వినతి**

**సూర్య, మెట్‌పల్లి:**



సేవకోసం ఏర్పాటైన మెట్‌పల్లి క్లబ్ ను ప్లాట్లుగా చేసి విక్రయిస్తు న్నారని, వెంటనే ఈ అక్రమ రిజిస్ట్రేషన్ల ను వెంటనే రద్దు చేయాలని క్లబ్ లో సభ్యత్వం కలిగిన వ్యక్తుల వారసులు కోరారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని కార్యాలయంలో సబ్ రిజిస్టర్ కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. 200 మంది సభ్యులతో ఏర్పాటైన మెట్‌పల్లి క్లబ్ ను గుట్టుచప్పుడు కాకుండా క్లబ్ ను పూర్తిగా కూల్చివేసి ప్లాట్లు ఏర్పాటు చేసి అక్రమంగా విక్రయాలు సాగించారని, కొనుగోలు చేసిన వారికి అక్రమ రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గత ఎంపీ, ఎమ్మెల్యే నిధులతో షటిల్ కోర్టు, హాలు తదితర వాటిని నిర్మించారన్నారు. ఈ క్లబ్బు పై విచారణ జరిపి రిజిస్ట్రేషన్ రద్దుచేసి బాధితులకు న్యాయం చేయాలని సబ్ రిజిస్టర్ కు అందజేసిన వినతిపత్రంలో కోరినట్లు వారు తెలిపారు. పోలీస్ స్టేషన్ లో, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా పిర్యాదులు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బర్ల అర్జున్, ధర్మపురి నందు, సుధీర్, పవన్, జయప్రకాష్, సాదుల్ల (గుల్లు) దొంతుల వెంకటేశ్వర్లు, అలకట్ల మణిదీప్ తదితరులు పాల్గొన్నారు

### వీరాపూర్ గ్రామ ప్రథమ సర్పంచ్ మృతి పట్ల సంతాపం

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామానికి చెందిన గ్రామ ప్రథమ సర్పంచ్ బొలిశెట్టి గంగారం(75) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు.కాగా ఆయన మృతికి మాజీ సర్పంచులు అల్లకొండ సాయాగౌడ్,గ్రామ మాజీ సర్పంచ్లు దిండిగాల రామ స్వామి,నీలి చిన్న మల్లయ్య, నాయకులు,తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు.కాగా గంగారం 1981 నుండి 1988 వరకు గ్రామ సర్పంచ్ గా ప్రజలకు సేవలు అందించారు.

# పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలన

## - ఎంసీసీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

**2సూర్య, చొప్పదండి**

పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా - సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా మండలంలోని భూపాలపట్నం గ్రామంలో గ్రామ ఇంచార్జి పెరుమాండ్ల గంగయ్య గౌడ్ గ్రామశాఖ అధ్యక్షుడు మాచర్ల అజయ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి గ్రామంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేయడంతో పాటు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం దిశగా పరిపాలన సాగిస్తున్నామన్నారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సహకారంతో



నియోజకవర్గంలో సంక్షేమం అభివృద్ధిని జోడు గుర్రాలుగా పరుగులు పెట్టిస్తున్నామని అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, మాజీ వైస్ ఎంపిపి మునిగాల విజయలక్ష్మి చందు, మాజీ సర్పంచ్ మునిగాల సుధాకర్ గౌడ్, తోడేటి డేవిడ్ పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ ఛైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, ముద్దసాని రంగన్న, ముద్దం తిరుపతి, కొట్టె అశోక్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, నెరుమట్ల మల్లేశం, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, కదారి శంకర్, తోడేటి విద్యాసాగర్, బండారి అఖిల్, బత్తిని సాగర్, పెరుమాండ్ల రవి, చుప్ప శ్రీనివాస్, ఈర్ల స్వామి, చిలుక సంజీవ్, గోస్కుల కొమురెల్లి, చిలుముల స్వప్న, గుంటి స్వరూప, గర్షకుర్తి సునీత, జహంగీర్, పెద్ది రాజేందర్, కోలపురి శ్రీకాంత్, ఆకుల సురేష్, కనుమల్ల రాజశేఖర్, సంబోజి సునీల్, మచ్చ రమేష్, రాపెల్లి ఐలయ్య, పెరుక శ్రీనివాస్, కాసు వేణుగోపాల్ రాజు, మారం శ్రీనివాస్ యాదవ్, బండారి రాజేష్, ఇరుకుల్ల సంతోష్, చీకట్ల గంగరాజు, వడ్లూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# టోబాకో ఫ్రీ జెనరేషన్ కోసం కేపీఎస్ హైస్కూల్ విద్యార్థుల ర్యాలీ

## - పొగాకు మనెద్దాం కొత్త జీవితం వైపు అడుగులు వేద్దాం

**సూర్య కోరుట్ల టౌన్**

నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా, కేపీఎస్ హైస్కూల్ విద్యార్థులలో పొగాకు వాడకానికి సంబంధించిన హానికర ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి కళాశాల నుండి మెయిన్ రోడ్ గుండా బయలుదేరి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తాము నేర్చుకున్న విషయాలను చార్ట్‌లు, పోస్టర్లు, స్లోగన్ కార్డులు, ఫ్లాష్ కార్డుల రూపంలో సృజనాత్మకంగా వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమం ద్వారా, విద్యార్థులు తమతో పాటు సమాజానికీ నశకు వ్యతిరేకంగా, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించాలనే సందేశాన్ని విస్తృతంగా వ్యాప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులు, ముఖ్యంగా పొగ త్రాగినప్పుడు లేదా నోటి ద్వారా వాడినప్పుడు, మానవ ఆరోగ్యంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలను చూపుతాయి అన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న 6 ఆవులు పట్టివేత

**సూర్య, నాగిరెడ్డిపేట్**



అక్రమంగా తరలిస్తున్న 6 ఆవులను సోమవా రం పట్టుకొని ఆవులను తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ మండలంలోని ఫిరోజ్ పూర్ తాండ నుండి అశోక్ లేలాండ్ వాహనంలో 6 ఆవులను ఎలాంటి అనుమతులు లేకుండా ఎల్లారెడ్డి వైపు అక్రమంగా తరలిస్తుండగా సోమవారం తెల్లవారుజామున పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా వాహనం ఆపకుండా వెళ్లడంతో పోలీసులు వెంబడించి మండలంలోని రాఘవపల్లి గేటు సమీపంలో పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఆవులను తరలిస్తున్న వాహన డ్రైవర్ షేక్ అలీముద్దీన్, ఫిరోజ్ అనే ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.

# ఎల్ఐసి యూనియన్ నాయకులకకు తక్కల్లపల్లి సన్మానం

**సూర్య జమ్మికుంట**

ఇటీవల నూతనంగా ఎన్నుకోబ డిన ఎల్ ఐ సీ ఏజెంట్ల లియాఫీ అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన లియాఫీ హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులు మొకిరాల సంపత్ రావు, ఉపాధ్యక్షులు మునిగాల సమ్మారావు, కోశాధికారి గంటా సంపత్ కార్యవర్గ సభ్యులు అందరినీ శాలువాతో సన్మానించి, అభినందనలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో జమ్మికుంట సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ పలువురు ఎల్ఐసి ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు

# కాంపోజిట్ సైన్స్ ల్యాబ్, ఇన్వెస్టిట్యూషన్ వేడుక

**సూర్య-గోదావరిఖని**

ఇక్కడి ఎన్టీపీసీ లోని శ్రీ చైతన్య హైస్కూల్‌లో సోమవారం కాంపోజిట్ సైన్స్ ల్యాబ్ ప్రారంభోత్సవ, ఇన్వెస్టిట్యూషన్ వేడుక ఘనంగా జరిగింది. ఇన్వెస్టిట్యూషన్ వేడుక విద్యార్థుల విధులు, బాధ్యతలతో కూడిన కొత్త క్యాబినెట్‌కు నాంది పలికింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇక్కడి రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంతా పాల్గొన్నారు. కొత్త కాంపోజిట్ సైన్స్ ల్యాబ్‌పై శ్రీ చైతన్య హైస్కూల్‌ను ఆయన అభినందించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ భావనల అవగాహనను మెరుగుపరుస్తుందని, విమర్శనాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుందని, శాస్త్రీయ వైఖరిని ప్రోత్సహిస్తుందని చెప్పుకొచ్చారు. చిన్నప్పటి నుంచి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. స్కూల్ కౌన్సిల్ సభ్యులలో కర్తవ్యం, గౌరవ భావాన్ని పెంపొందించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరిస్తూ విద్యార్థులను అభినందించారు. శ్రీ చైతన్య హైస్కూల్ ప్రిన్సిపాల్ ఎన్. ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ డీజీఎం ప్రవీణ్. కె. చౌదరి, సిఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ ఎస్. ఎ. రాజు, ఇతర అధికారులు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ వారు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలి

**సూర్య - కథలాపూర్**

కోరుట్ల - వేములవాడ రహదారి నుండి మోడల్ స్కూల్ వరకు మంజూరైన రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని బిజెపి మండల పార్టీ నాయకులు ఎంపిడిఓ కు వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలో సోమవారం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు మల్యాల మారుతి వినతి పత్రం అందించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. మోడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు వర్ష కాలంలో వర్షం పడ్డప్పుడల్ల ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా పనులను ప్రారంభించాక కాంట్రాక్టర్ అలసత్వం ప్రదర్శిస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. పనులను వెంటనే ప్రారంభించాకపోతేబిజెపి పార్టీ ఆద్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గడ్డం జీవన్ రెడ్డి, ధర్మపురి జలందర్, గాంధారి శ్రీనివాస్, కాషోజీ ప్రతాప్ ,కల్లెడ ప్రసాద్ తదితరులు ఉన్నారు.




# సహకార ఎఫ్ పివోల సమీక్ష సమావేశం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లాలో ఎఫ్.పి.వో ( ఫుడ్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్) లు గా ఎంపికైన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సమీక్ష సమావేశం సోమవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా సహకార అధికారి సి హెచ్. మనోజ్ కుమార్ ఎఫ్ పి వో ల ఏర్పాటు ఉద్దేశాలను వివరించారు. జాతీయ సహకార అభివృద్ధి మండలి రాష్ట్రంలో సహకార సంఘాలను ఎఫ్ పి వో లుగా అభివృద్ధి చేసే దిశగా నిర్వహణ నిధులను విడుదల చేసిందని తెలిపారు. ఎఫ్ పి వో సంఘాలు తమ తమ సంఘాల పరిధిలో వివిధ ఆహార ధాన్యాలు, ఉత్పత్తులను ఉత్పత్తి చేసే అవకాశం ఉందన్నారు. జిల్లా లో వ్యవసాయం ప్రధాన పాత్ర పోషిస్తుంది కాబట్టి ఈ దిశగా సంఘాలు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ కాకతీయ సహకార శిక్షణ సంస్థ అధ్యాపకుడు వెంకటేశ్వర్లు ఎఫ్ పి వో లకు మార్గ నిర్దేశం చేశారు. కార్యక్రమం లో సహకార శాఖ అధికారులు సుజాత, అసద్, నిజామొద్దిన్, సహకార సంఘాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# మురికి కాలువ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి

**సూర్య - కథలాపూర్**

ప్రభుత్వ దవాఖాన నుండి మోడల్ స్కూల్ వెళ్లే దారిలో మురికి కాలువ నిర్మాణ పనులను మొదలుపెట్టినట్లు సోమవారం పి ఆర్ ఎ ఇ జగదీశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ దవాఖాన నుండి మోడల్ స్కూల్ వరకు మురికి కాలువ, కోరుట్ల - వేములవాడ రహదారి నుండి మోడల్ స్కూల్, ప్రభుత్వ కళాశాల, కస్తూర్బా పాఠశాలల వరకు రూ ఒక కోటి 30 లక్షల నిధులు మంజూరు చేసిందని, అందులో బాగంగా మురికి కాలువ నిర్మాణ పనులను ప్రారంభించామని తెలిపారు. వర్షాల కారణంగా పనులు కొంచెం ఆలస్యం అయ్యిందని, మురికి కాలువ నిర్మాణ పనులు కాగానే రోడ్డు నిర్మాణ పనులను మొదలు పెడతామని పేర్కొన్నారు.

# విద్యార్థినిలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలి

## - ఎంఈఓ మోహన్

**సూర్య,చొప్పదండి**

చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలను మండల విద్యాధికారి పి మోహన్ శుక్రవారం సందర్శించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం ఉదయం బాలికల గురు కులాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వంట గదిని క్షుణ్ణంగా పరిశీలించారు. కూరగాయలు, నిత్యా వసర సరుకులు పరిశీలించారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థు లతో మాట్లాడారు. గురుకులంలో అందిస్తున్న భోజన వసతులను రుచి కరమైన వంటలను విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ విద్యార్థులకు తప్పకుండా పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. పౌష్టికాహారాన్ని తీసుకుంటేనే అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావని తెలిపారు. ప్రతి విద్యార్థి విద్యపై శ్రద్ధ వహించాలని కోరారు. సిక్ రూమును సందర్శించి వారితో మాట్లాడారు మెడిసిన్ అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. విద్యార్థుల సమాధానంతో తృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా బీడీ వర్కర్స్ యూనియన్ సిఐటియు నూతన కమిటీ ఎన్నిక

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలంగాణ బీడీ,సిగార్ వర్కర్స్ యూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా 3వ మహాసభలు సిరిసిల్ల పట్టణంలో చేనేత వస్త్ర వ్యాపార సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు. మహాసభ సందర్భంగా రాష్ట్ర నాయకత్వం సమక్షంలో 21 మందితో నూతన కమిటీని నియమించడం జరిగింది. ఈ కమిటీలు బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు ముశం రమేష్,అధ్యక్షులు శ్రీరాముల రమేష్ చంద్ర,ప్రధాన కార్యదర్శి సూరం పద్మ,కోశాధికారిగా జిందం కమలాకర్,ఉపాధ్యక్షు లు దాసరి రూప,కావేటి సత్యం,లక్ష్మణ్ లు, కార్యదర్శిలుగా బెజుగం సురేష్,బోనాల లక్ష్మి,కీసరి పుష్పల,కమిటీ సభ్యులుగా మాడుగుల మల్లయ్య, గట్ల సప్న,లింగంపల్లి జ్యోతి,గురజాల మమత, సులోచన,వాణి,మానస తదితరులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ నూతన కమిటీగా ఎన్నికైన వారికి అభినందనలు తెలియజేస్తూ రాబోయే కాలంలో జిల్లాలో బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని అన్నారు.